रीडर-४
వాచకం-4

तेलुगु
वेलुगु

రచయిత :

వై. వెంకటరమణరావు

తెలుగు వెలుగు

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్
మైసూరు

सत्यमेव जयते

తెలుగు వెలుగు

వాచకం 4

Central Institute of Indian Languages, Mysore. Second Language Textbook Series.
Telugu Velugu Vol. IV [Telugu Textbook for Hindi speaking students]
by Venkataramana Rao, Pg. xi+118.

తెలుగు వెలుగు

వాచకం 4

సలహాదారులు :

డా॥ డి. పి. పట్టనాయక్

డా॥ యం. యస్. తిరుమలై

డా॥ కె. వి. వి. యల్. నరసింహారావు

రచయిత :

వై. వెంకటరమణరావు

सत्यमेव जयते

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్

మైసూరు

First Published : *June 1976* / *Jyeṣṭha 1898*

Price : Rs. 5/-

Published at the Central Institute of Indian Languages, Manasagangotri, Mysore-570006, by D. P. Pattanayak, Director and Printed by Kempalingaiah, Proprietor, Aravinda Printers, Mysore, Karnataka State.

FOREWORD

Haryana is the first State to respond to our call for systematic language planning. The State opted for Telugu with a view to implementing the three-language formula in a more serious manner. So far we have trained 70 teachers from Haryana State who are working as Telugu teachers. We have also offered a Refresher Course at the end of the second year. It was soon realised by the teachers as well as the State authorities that the books whether prepared by the Andhra Pradesh Government for the mother-tongue Telugu children or prepared elsewhere, were not suitable for the Secondary School children at Haryana. It was necessary to produce text-books specially suited to those children who learn Telugu as second language and whose mother-tongue is Hindi. At the request of the State Government, the Central Institute of Indian Languages undertook to produce a text-book to be used in the State. I am glad that Dr. Y. Venkata-ramana Rao, a member of the faculty of the Southern Regional Language Centre of the Central Institute of Indian Languages, undertook to write this book.

This book contains 15 lessons. Out of these, 10 are selections from various sources and the rest are written by the author. At the end of each lesson suitable language excercises are designed specially having in view the need of the second language learners. Excercises are also designed to test the comprehension of the lesson and to give practice on new structures that appeared in the selections. There are two poems also. The lessons are included not only to teach the language but also to give a glimpse of the aspects of Telugu language, literature, society and history.

The consultants have spent considerable time in discussing the format and in evaluating the book as a whole. All those who have helped in making this book a success deserve appreciation. If Hindi speaking students find it useful for learning Telugu then I would consider this project a success.

Debi Prasanna Pattanayak

FOREWORD

Haryana is the first State to respond to our call for systematic language planning. The State opted for Telugu with a view to implementing the three-language formula in a more serious manner. So far we have trained 70 teachers from Haryana State who are working as Telugu teachers. We have also offered a Refresher Course at the end of the second year. It was soon realised by the teachers as well as the State authorities that the books whether prepared by the Andhra Pradesh Government for the mother-tongue Telugu children or prepared elsewhere, were not suitable for the Secondary School children at Haryana. It was necessary to produce text-books specially suited to those children who learn Telugu as second language and whose mother-tongue is Hindi. At the request of the State Government, the Central Institute of Indian Languages undertook to produce a text-book to be used in the State. I am glad that Dr. Y. Venkata-ramana Rao, a member of the faculty of the Southern Regional Language Centre of the Central Institute of Indian Languages, undertook to write this book.

This book contains 15 lessons. Out of these, 10 are selections from various sources and the rest are written by the author. At the end of each lesson suitable language excercises are designed specially having in view the need of the second language learners. Excercises are also designed to test the comprehension of the lesson and to give practice on new structures that appeared in the selections. There are two poems also. The lessons are included not only to teach the language but also to give a glimpse of the aspects of Telugu language, literature, society and history.

The consultants have spent considerable time in discussing the format and in evaluating the book as a whole. All those who have helped in making this book a success deserve appreciation. If Hindi speaking students find it useful for learning Telugu then I would consider this project a success.

కృతజ్ఞతలు

కేంద్ర భారతీయ భాషా సంస్థ, మైసూరువారు నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో మాతృభాషగాని భాషను అభ్యసించడానికి పాఠ్యపుస్తకాల నిర్మాణం ఒకటి. తెలుగులో ఈ పుస్తకంతో నాలుగు వాచకాల నిర్మాణం పూర్తయింది. ఈ నాలుగు వాచకాలను క్రమబద్ధమైన పద్ధతిలో అధ్యయనం చేయటం పూర్తి చేస్తే తెలుగులో సామాన్యంగా వాడే వాక్యాలతో పరిచయం పాఠకులకు లభిస్తుంది. ఆ ఉద్దేశ్యంతోనే ఈ పుస్తకాల్లో పాఠ్యాంశాలు వాటికి తగినఅభ్యాసాలు పొందు పరుప బడ్డాయి. ఈ కార్యక్రమంలో కడపటి వాచక రచనాబాధ్యత కూడా నాకే అప్పగించారు సంస్థ నిర్దేశకులైన డా॥ దేబీప్రసన్న పట్టనాయక్‌గారు. వారి ప్రోత్సాహమే ఈ పుస్తక నిర్మాణానికి పునాది. వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

పుస్తక నిర్మాణంలో సహాయ సలహాలందిస్తూ ప్రతి పాఠం ఎన్నికలోనూ అభ్యాసాల పొందికలోనూ మార్గం చూపిన డా॥ యం. యస్. తిరుమలై గార్కి, పుస్తకంలోని హిందీ అనువాదాభ్యాసాలను సరిచేసి చక్కదిద్దిన డా॥ బాలగోవింద మిశ్రాగార్కి, పూర్తి పుస్తకాన్ని చదివి సలహాలిచ్చిన డా॥ కె. వి. వి. యల్. నరసింహారావు గార్కి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

అడుగడుగునా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సలహాలొసగిన దక్షిణ ప్రాంతీయ భాషా కేంద్రం, మైసూరు తెలుగు విభాగంలోని మిత్రులకు నా నెనరులు.

శ్రీ యం. యస్. ఉదయమూర్తి గారు రచించిన ఆంగ్ల మూలానికి కొడవటిగంటి కుటుంబరావు గారి తెలుగు సేత అయిన "ఎల్ల ఎరుగని కడలి" నుండి "సముద్రంలోని సంపద" అనే వ్యాసాన్ని అనుమతించిన దక్షిణ భాషా పుస్తక సంస్థ, మద్రాసు వారికి, "నాన్న కోసం" అనే గేయానికి అనుమతిచ్చిన శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి 'కరుణశ్రీ' గార్కి, ఆంధ్ర ప్రభలో పునశ్చరణ తరగతులు అనే శీర్షికన ప్రచురితమైన (శ్రీ నాగేశ్వర రావు గారి) 'కోతులు–సూచీముఖి పిట్ట' కథను, "ఆంధ్రప్రభ" దిన పత్రికలో ప్రచురితమైన వార్తలను ముద్రించుకోడానికి అనుమతిచ్చిన ఆంధ్రప్రభ యాజమాన్యం వారికి, తమ 'నూరు వ్యాసాలు' పుస్తకం నుంచి "దేశభక్తి" వ్యాసాన్ని తీసుకోడానికి అనుమతిచ్చిన శ్రీ కొమ్మన రాధాకృష్ణరావు గార్కి, జన్మభూమి శీర్షికతో తమ గేయాన్ని ప్రచురించుకోడానికి అనుమతించిన ఆచార్య రాయప్రోలు సుబ్బారావు గారికి, శ్రీ వి. పి. రాఘవాచారి గారి "ఖడ్గ తిక్కన" కథను తమ కథామంజరి రెండో భాగం నుంచి పునర్ముద్రించుకోడానికి అనుమతిచ్చిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) హైదరాబాదు వారికి, "నందిని" పత్రిక నుంచి శ్రీ దాశరథి రంగాచార్యులు గారి "స్నేహం" వ్యాసాన్ని తీసుకోడానికి అనుమతిచ్చిన యువభారతి, హైదరాబాదు వారికి, శ్రీ యన్. టి. రామారావుగారితో, సంభాషణ జరిపి ఆ సంభాషణాంశాలను పుస్తకంలో ఉపయోగించుకోడానికి ఇచ్చిన శ్రీ. సి. రామచంద్రరావుగార్కి, నటరత్న శ్రీ. యన్. టి. రామారావుగార్కి "చరిత్ర పుటల్లో తెలుగు దేశం" వ్యాసానికి అనుమతిచ్చిన శ్రీ వి. లక్ష్మణరెడ్డి, పి. కె. ఆర్. కళాశాల, గన్నవరం గార్కి నా తరపున ధన్యవాదాలు.

అంతేగాక పుస్తకానికి బొమ్మలు గీచిపెట్టిన శ్రీ పరమానంద బారిక్ గార్కి, ముద్రణ వ్యవహారం చూసిపెట్టిన శ్రీ ఎచ్. ఎల్. ఎన్. భారతిగార్కి, అందంగా ముద్రించిన శ్రీ అరవింద ప్రింటర్స్, మైసూరు వారికి నా కృతజ్ఞతలు.

యద్దనపూడి వెంకటరమణరావు

విషయసూచిక

1. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు

గమనించు	పోరాటం	రద్దు	సాగు
దూకు	నెరవేరు	న్యాయవాదవృత్తి	వదలివేయు
సభ్యుడు	పూరించు	జాతీయ	ఎదురురొమ్ము
రాజకీయాలు	నివేదిక		

ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పని చేసిన వారు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు. ఆయన ప్రసిద్ధి కెక్కిన దేశ భక్తుడు. ఆయన ధైర్య సాహసాలను గమనించి ఆయన్ను "ఆంధ్ర కేసరి" అన్నారు. కేసరి అంటే సింహం.

ప్రకాశం పంతులుగారు క్రీ. శ. 1872 లో గుంటూరు జిల్లాలో ఒక సామాన్య బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. చిన్నతనం లోనే తండ్రి చనిపోయారు. కావున ఆయన చదువు బాగా సాగలేదు. మిడిల్ స్కూలు చదువు మాత్రం పూర్తయింది. అప్పుడు రాజమండ్రి నివాసులైన శ్రీ హనుమంతరావు నాయుడుగారు సహాయం చేశారు. అందువల్లనే ప్రకాశంగారు రాజమండ్రి చేరారు. అక్కడ తన ఎఫ్. ఏ. పరీక్ష ముగించి మద్రాసు లా కాలేజీకి వెళ్లారు. లా పూర్తి చేసిన తర్వాత రాజమండ్రికే చేరి సెకండరీ గ్రేడు ప్లీడరుగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు.

ఆయన చిన్న తనం నుండే కొంత మందికి నాయకుడుగా ఉండేవారు. ఆయనకు



నాటకాలంటే కూడా చాలా ఇష్టం. నాటకాల్లో ఆయన ఆడవేషం వేసేవారు.

1903లో ఆయన ఇంగ్లండు వెళ్లారు. ఇంగ్లండులో ఇండియన్ అసోషియేషన్‌లో సభ్యుడుగా చేరారు. అప్పుడే దాదాబాయి నౌరోజీ, రమేశ్ చంద్రదత్తు మొదలైన జాతీయ నాయకులతో ఈయనకు పరిచయం కలిగింది. అప్పుడే ప్రకాశం గారి దృష్టి దేశ రాజకీయాల పై కూడా పడింది. 1907లో బారిష్టరై మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు మొదలు పెట్టారు. స్వదేశానికి వచ్చి ఆయన 1921 వరకు బాగా డబ్బు, కీర్తి సంపాదించారు.

1921వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమం వచ్చింది. ప్రకాశం పంతులుగారు వెనకా ముందూ చూడకుండానే జాతీయ పోరాటం లోకి దూకారు. ఎక్కువ డబ్బు సంపాదించి పెడుతున్న న్యాయవాద వృత్తిని కూడా వదలివేశారు.

ఎందులో దిగినా పూర్తి మనస్సుతో దిగేవారు ప్రకాశంగారు. బ్రిటిష్‌వారి పరిపాలనను తీవ్రంగా విమర్శించేవారు. ఈ ఉద్దేశ్యంతోనే "స్వరాజ్య" అనే పత్రికను స్థాపించారు. ప్రజల్లో దేశభక్తిని పూరించారు.

ఉప్పు సత్యాగ్రహంలో ఈయన చూపిన ధైర్యం సాహసం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. 1927 లో సైమన్ కమీషన్ మద్రాసు వచ్చింది. అన్ని రాష్ట్రాల్లో మాదిరిగానే ఇక్కడా నల్ల జండాలు చూపించారు. ప్రజలు శాంతంగా ఉన్నా ప్రభుత్వం వారు తుపాకులు కాల్పించారు. లాఠీలతో కొట్టించారు. పికెటింగ్ చేసినవారిలో ఒకడు వెంటనే చనిపోయాడు. ప్రజలు ఆగిపోయారు. కాని గుంపులో నుండి ప్రకాశంగారు ముందుకు దూకారు. తన ఎదురు రొమ్ము చూపి "కాల్చండి" అని గర్జన చేశారు. బ్రిటిష్ సిపాయిలకు ఏమీ తోచలేదు, వెనుకకు తగ్గారు. అంతటితో కాల్పులు ఆగిపోయాయి. ప్రకాశం పంతులుగారు "ఆంధ్ర కేసరి" అన్న బిరుదును సార్థకం చేసుకొన్నారు. ఆ స్థితిలో అంత ధైర్యం ఎంత మంది చూపిస్తారు?

1937 లో మొట్టమొదటి సారిగా ప్రభుత్వం కాంగ్రెసు చేతుల్లోకి వచ్చింది. శ్రీ రాజగోపాలాచారిగారు ముఖ్యమంత్రి అయ్యారు. అప్పుడు ప్రకాశంగారు రెవెన్యూమంత్రి పదవి స్వీకరించారు. ప్రకాశంగారు తన శాఖను చక్కగా పరిశీలించారు. జమీందారీ రద్దుకు ఒక నివేదికను (రిపోర్టు) తయారు చేశారు. తర్వాత భారతదేశంలో జమీందారీ రద్దుకు ప్రకాశంగారి ఈ నివేదిక మూల మయింది.

1946 లో గాంధీగారి అభిప్రాయాన్ని కూడా లెక్కచేయ కుండా మద్రాసు ముఖ్యమంత్రి అయ్యారు. ఇది కాంగ్రెసు చరిత్రలోనే చాల విచిత్రమైన విషయం. దీన్ని బట్టి ప్రజలలో ఆయనకు ఎంత పలుకుబడి గలదో తెలుస్తుంది.

మొదటి నుండి పనిచేసిన కాంగ్రెసు మీద ఆయనకు గౌరవం తగ్గింది. అప్పుడు ఆయన "ప్రజాపార్టీ"ని స్థాపించారు. నిజంగా ఆయన ప్రజానాయకుడై ప్రజాపార్టీ

అన్న పేరు సార్థకం చేశారు. ఆయన డబ్బు ఎవరినీ కోరలేదు. ప్రజలే ఆయనకు డబ్బు అవసరాన్ని బట్టి ఇచ్చేవారు.

కాంగ్రెసు నుండి విడిపోయినా 1953 లో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన్నే ముఖ్య మంత్రిగా ఆంధ్రులు కోరారు. కొత్త రాష్ట్రానికి డబ్బు లేదు. ముఖ్య పట్టణం లేదు. అయినప్పటికీ ఆయన బాధ్యత స్వీకరించారు. ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి మార్గాలన్నీ వేసి చూపారు.

85 సంవత్సరాలు జీవించిన ఈ దేశభక్తుడు, ఆంధ్రులకు మిత్రుడు, గురువు, నేత, ప్రజానురంజకుడు. ఆయన చిరకాలంగా కోరినది తెలుగు వాళ్లందరూ ఏకంగా ఒక రాష్ట్రంలో ఉండటం. ఆ వాంఛ 1956 లో నెరవేరింది. ఆంధ్రుల చరిత్రలో చిరస్మరణీయుడు "ఆంధ్ర కేసరి".

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. కేసరి అంటే సింహం
2. స్కూలు అంటే పాఠశాల
3. బుక్ (book) అంటే పుస్తకం
4. వాల్ (wall) అంటే తెలుగులో గోడ
5. న్యాయవాద వృత్తి అంటే లాయరుపని.

II కింది వాక్యాలను ఉదాహరణలో మాదిరి కలపండి:

ఉదా: (a) ప్రకాశం పంతులుగారు ఒక పత్రికను స్థాపించారు. దాని పేరు "స్వరాజ్య".

జవాబు: ప్రకాశం పంతులుగారు "స్వరాజ్య" అనే పత్రికను స్థాపించారు.

1. పూర్వం అయోధ్యను ఒక రాజు పాలించేవాడు. ఆయన పేరు దశరథుడు.
2. పూర్వం ఒక రాజకుమారుడు ఉండేవాడు. అతని పేరు విజయపాలుడు.
3. ఒక పోలీసు కుక్క ఇద్దరు దొంగల్ని పట్టుకొంది. దాని పేరు మోతీ.
4. పూర్వం అమరావతి దగ్గర ఒక విశ్వవిద్యాలయం ఉండేది. దాని పేరు ధాన్యకటక విశ్వవిద్యాలయం.

III మాదిరి చూడండి. ఆ విధంగా కింద ఇచ్చిన పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.

మాదిరి: నాటకాలు —— ప్రకాశంగారు

జవాబు: నాటకాలంటే ప్రకాశంగారికి చాలా ఇష్టం.

1. మిఠాయిలు — పిల్లలు
2. పాలు — పిల్లి
3. డబ్బు — అందరు
4. పుస్తకాలు చదవటం — సీత

IV కింద A భాగంలో శబ్దాలకు అర్థాలు B భాగంలో ఉన్నాయి. వాటిని గుర్తించి జతపరచండి :

A	B
ముగించి	స్త్రీపాత్ర
చిన్నతనం	ప్రారంభించు
ఆడవేషం	బాల్యకాలం
మొదలుపెట్టు	నిలిచిపోవు
ఆగిపోవు	ఆధారమయింది
మూలమయింది	పూర్తిచేసి

V కింది వాటిని సొంత వాక్యాలలో ప్రయోగించండి :

కీర్తిసంపాదించు	చేతుల్లోకి వచ్చు
దేశభక్తిని పూరించు	కన్ను మూయు
ముందుకు దూకు	దృష్టి పైన బడు
సార్థకం చేయు	లెక్కచేయు

VI కింద A భాగంలో సంఘటన, B భాగంలో ఆ సంఘటన జరిగిన సంవత్సరం ఇవ్వబడ్డాయి. వానిని జతపరచండి :

A భాగం	B భాగం
సహాయ నిరాకరణోద్యమం	పంతొమ్మిది వందల యాభై మూడు
ప్రకాశంగారు ఇంగ్లండు వెళ్లినది	పంతొమ్మిది వందల ఇరవై ఏడు

సైమన్ కమిషను వచ్చినది	పంతొమ్మిది వందల యాభై ఏడు
ఆంధ్రరాష్ట్రం ఏర్పడినది	పంతొమ్మిది వందల ఇరవై ఒకటి
ప్రకాశంగారు ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినది	పంతొమ్మిది వందల యాభై ఆరు.

VII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. ప్రకాశం పంతులుగారు ఎప్పుడు పుట్టారు?
2. ఇంగ్లండులో ప్రకాశంగారికి ఎవరెవరితో పరిచయం కలిగింది?
3. ప్రకాశంగారు బ్రిటిష్ సిపాయిలతో ఏమన్నారు? ఎందుకు అలా అన్నారు?
4. ప్రకాశంగారి కోరిక ఏమి? అది ఎప్పుడు నెరవేరింది?

VIII కింద ఇచ్చిన విషయాలను ఆధారంగా చేసుకొని ఒక వ్యాసం రాయండి:

విప్లవ వీరుడు సీతారామరాజు

1. జననం–1897 జులై 4 వ తేదీ.
2. జన్మస్థలం–ఆంధ్రప్రదేశ్–విశాఖపట్నం జిల్లా–పాండ్రెం గ్రామం.
3. తల్లిదండ్రులు–తండ్రి వెంకటరామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ.
4. చిన్నతనంలో చదువు మీద ఆసక్తి తక్కువ–గుర్రపు స్వారి–కుస్తీలు–కర్రసాము–విలువిద్య–అతనికిష్టం.
5. సీతారామరాజు జాతీయభావాలుగలవాడు ——— దేశభక్తి.

6. ఇంగ్లీషువాళ్ల అన్యాయాలు—ముఖ్యంగా అడవి ప్రాంతంవారిమీద—వారికి నాయకులు లేరు—సీతారామరాజు నాయకుడు అయ్యాడు.

7. ఆంగ్ల సైనికులను ఓడించారు—

8. సర్ రూథర్‌ఫర్డు ఆంగ్ల అధికారి—క్రూరుడు—అన్యాయాలు చేశాడు—ఇళ్లు కాల్పించారు.

9. సంధికోసం సీతారామరాజును పిలిచాడు—తుపాకితో కాల్పించాడు.

IX తెలుగులోకి అనువాదం చేయండి:

चार साल में एक बार खेलों में भाग लेने की प्रथा ई० पू० 776 में आरंभ हुई है। ओलंपिया नामक ग्रीक देवता को प्रसन्न करने के लिए गर्मियों में इन खेलों का आयोजन किया जाता था। ग्रीस के बारह प्रधान देवताओं के रहने की जगह का नाम भी ओलंपिया है। आरंभ में सिर्फ दौड़ की ही होड होती थीं। बाद में और कुछ खेल इन में सम्मिलित किये गये। 1912 से महिलाएँ भी इन में भाग लेने लगी हैं।

आजकल इन खेलों में 150 देश भाग ले रहे हैं। ये खेल जाति, देश, धर्म आदि संकुचित सीमाओं से मनुष्य को ऊपर ले जाने में बहुत सहायक हैं। इन खेलों के संचालन के पीछे विश्व-मैत्री और विश्व शाँति की ओर मानव की प्रगति की भावना है।

ग्रीस	=	గ్రీకుదేశం
गर्मी	=	వేసవి, ఎండాకాలం
दौड की होड़	=	పరుగుపందెం
संकुचित	=	సంకుచితమైన
आयोजन करना	=	నిర్వహించు

2. సముద్రం లోని సంపద

లవణం	ఇగురబెట్టు	ప్రసరింపజేయు
అంచనా	రెచ్చగొట్టు	కంపు
విరివిగా	పరిశోధన	ఎముకలు
గాజు	కనిపెట్టు	పాచి
ముడివస్తువు	మడ్డి	గుల్లలు
తాలూకు	పరిగణించు	గిడ్డంగి
మూలకం	ఒత్తిడి	వివేచన
పేరుకొను		

సముద్రం నుంచి మనకు ప్రధానంగా లభించేది ఉప్పు. 100 గ్రాముల సముద్రపు నీటిలో 3.6 గ్రాముల లవణాలుంటాయి. సముద్రంలో 10 లక్షల కోట్ల టన్నుల ఉప్పు ఉన్నదని అంచనా వేశారు.

రసాయన శాస్త్రంలో ఉప్పును సోడియమ్ క్లోరైడ్ అంటారు. విద్యుద్విభజన ద్వారా ఉప్పు నుంచి సోడియమూ, క్లోరీనూ వేరుపరుచవచ్చు. సోడియంనుంచిగాని, ఉప్పునుంచి గాని సోడియం హైడ్రాక్సయిడ్ తయారు చేయవచ్చు. దాని నుంచి చాకలి సోడా ఉప్పు, వంటకు ఉపయోగించే సోడా ఉప్పు, ఫోటోగ్రాఫర్లు ఉపయోగించే హైపో మొదలైన అనేక పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ కాలపు వింత పదార్థం ప్లాస్టిక్ క్లోరిను సహాయంతో ఉత్పత్తి అవుతుంది.

ఉప్పు ఆహార పదార్థాలను దీర్ఘకాలం చెడకుండా ఉంచుతుంది. తోళ్లు పదును చెయ్యడానికి, కలంకారీ పనికి, సబ్బులు తయారు చెయ్యడానికి, పట్టినూనెను శుద్ధి చెయ్యడానికి, గాజూ కాగితమూ తయారు చెయ్యడానికీ ఉప్పును విరివిగా వాడుతారు.


మెగ్నీషియం లభించే స్థలాలలో ముఖ్యమైనది సముద్రం. సముద్ర జలాన్ని ముడివస్తువుగా ఉపయోగించి మెగ్నీషియంను ఉత్పత్తి చేసే పెద్ద ఫ్యాక్టరీలు బ్రిటను లోనూ, అమెరికాలోనూ ఉన్నాయి. విమానాలూ, ఫోటోలు తీయడానికి ఉపయోగించే "ఫ్లాష్ బల్బు"లూ తయారు చెయ్యడానికి మెగ్నీషియం అవసరం.

పైన చెప్పినవిగాక సముద్ర జలంలో పొటాషియం, కాల్షియముల తాలూకు సల్ఫేటులూ, కార్బనేటులూ, బ్రోమైడులూ ఉన్నాయి. సముద్ర జలాన్ని రసాయనిక విభజన చెయ్యగా మనకు తెలిసిన మూలకాలలో యాభై లభించాయి.

రాగిని సముద్ర జలం నుంచి తీయడం లాభదాయకము అన్న విషయమై బ్రిటిషు శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేసి, రాగిని భూమిలోని ఖనిజాలనుంచి తయారు చెయ్యడం కన్న సముద్రజలం నుంచి తయారు చెయ్యడమే చౌక అని నిర్ణయించారు.

సముద్రంలో గల అన్ని మూలకాల కన్న మానవుడి ఆశలను హెచ్చుగా రెచ్చగొట్టినది బంగారం. ఒక టన్ను బరువుగల సముద్ర జలంలో 0.000004 గ్రాము బంగారం ఉన్నది. సముద్రంలో ఉన్న బంగారమంతా తీయగలిగితే ప్రపంచంలో ఉన్న ప్రతి మనిషికీ 9 పౌనుల బంగారం లభిస్తుందని ఒక శాస్త్రజ్ఞుడన్నాడు.

సముద్రపు నీటిలో అయొడిన్ ఉన్నది. అది సముద్రంలోని మొక్కలలోనూ, జంతువులలోనూ, పేరుకొని ఉన్నది. సముద్రజలం నుంచి ఉప్పును సహజ పద్ధతిలో (నీటిని ఇగుర బెట్టి) తయారు చేసినప్పుడు దాని వెంట స్వల్పంగా సోడియం అయొడైడ్ కూడా ఉంటుంది. మన శరీరాలు సక్రమంగా పెరగడానికి అయొడిన్ ఎంతో అవసరం.



సముద్ర పరిశోధనల ఫలితంగా అనేక వింత విషయాలు బయటపడ్డాయి. శాస్త్రజ్ఞులు సముద్రం అడుగున పెట్రోలియం క్షేత్రాలు కనిపెట్టారు. అమెరికాలో వీటి నుంచి నూనె తీస్తున్నారు. సముద్రం అడుగున నేలపై ఉండే మడ్డిలో అమూల్యమైన రేడియం ఉంటుందన్న విషయం తెలిసినదే. అక్కడ మాంగనీజు శిలలు కూడా కనుగొనబడ్డాయి. నైట్రేటులూ, ఫాస్ఫేటులూ లాంటి రసాయనికపు ఎరువులు కూడా సముద్రంలో ఉన్నాయి.

సముద్రపు సంపద అయిన చేపలు పుష్టికరాహారంగా ప్రపంచమంతటా పరిగణింప బడుతున్నాయి. చేపలలో మాంసకృత్తులూ (ప్రోటీనులు), కొవ్వూ, ఏ, డీ విటమినులూ ఉన్నాయి. "కాడ్" (గండుమీను), "హాలిబట్" చేపల కార్జాలను తీసి, కొద్దిపాటి ఒత్తిడిగల నీటి ఆవిరిని వాటిపైన ప్రసరింప జేసి, వాటినుంచి (చేప) నూనె

తీస్తారు. ఈ నూనె కంపుగొట్టి కడుపులో తిప్పుతుంది గానీ, శరీరానికి, ముఖ్యంగా ఎముకలు పెరగడానికి చాలా మంచిది. పశ్చిమ దేశాలలో సబ్బు తయారు చెయ్యడానికి కొబ్బరి నూనె బదులు ఈ చేపనూనె వాడుతారు. రంగుల తయారీకీ, తోళ్లు పదును చెయ్యడానికి కూడా ఈ నూనే ఉపయోగ పడుతుంది.

తుడిచి శుభ్రం చెయ్యడానికి ఉపయోగించే "స్పాంజి" అనే సముద్రపు పాచి సముద్రం నుంచే లభిస్తుంది. సముద్రపు జంతువుల గుల్లలలో నున్నమూ అలంకరణ వస్తువులూ లభిస్తాయి. మనం సముద్రంలోని నిర్జీవ మైన (ఉప్పులాటి) పదార్థాలనూ ఉపయోగిస్తాం, సజీవాలనూ విడిచి పెట్టం.

సముద్రం—ప్రకృతి యొక్క జలాశయం, ప్రకృతి యొక్క గిడ్డంగి—ఎవరికి? ఎందుకు? నిస్సందేహంగా మానవుడి కోసం. దూరదృష్టితోనూ వివేచనతోనూ అతడు ఉపయోగించుకొనడానికి.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి:

1. సముద్రంలో ఉన్న బంగారమంతా తీయగలిగితే ప్రపంచంలో ఉన్న ప్రతి మనిషికీ 9 పౌనుల బంగారం వస్తుంది.

2. మీరు తెలుగులో సుమారు వంద పుస్తకాలు చదవగలిగితే మీకు తెలుగు బాగా వస్తుంది.

3. ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కగలిగితే ఎవరికైనా మంచి పేరు వస్తుంది.

4. మన దేశంలోని వారందరూ కష్టపడి పని చేయగలిగితే మనకందరికీ అన్నం దొరుకుతుంది.

5. మీరు రేపు మా ఊరు చేరగలిగితే నేను మీకు వెయ్యి రూపాయలు ఇస్తాను.

II మౌఖిక అభ్యాసం చెయ్యండి :

1. సముద్రంలో గల అన్ని మూలకాల కన్న మానవుడి ఆశలను రెచ్చగొట్టినది బంగారం.

2. క్లాసులోని అందరు విద్యార్థుల కన్న తెలివైనవాడు సురేశ్ కుమార్.

3. భూమి మీద నివసించే అన్ని జంతువుల కన్న పెద్దది ఏనుగు.

4. పరిమాణంలోనూ బరువులోనూ సూర్యగోళం అన్ని గ్రహాల కన్న చాల పెద్దది.

III ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది వాక్యాలను విడదీయండి.

ఉదా : అయొడిన్ సముద్రంలోని మొక్కలలోనూ జంతువులలోనూ ఉన్నది.

జవాబు : 1. అయొడిన్ సముద్రంలోని మొక్కలలో ఉన్నది.

2. అయొడిన్ సముద్రంలోని జంతువులలో కూడా ఉన్నది.

1. రాగి భూమిలోని ఖనిజాలలోనూ సముద్రజలంలోనూ ఉన్నది.

2. సముద్రజలం నుండి మెగ్నీషియం తయారు చేసే ఫ్యాక్టరీలు బ్రిటన్‌లోనూ అమెరికాలోనూ ఉన్నాయి.

3. గోపీ ఇంటిలోనూ బడిలోనూ బాగా పాఠాలు చదువుతాడు.

IV ఉదాహరణలను గమనించండి. ఆ విధంగా కింది శబ్దాలను కలపండి:

ఉదా: 1. నీరు + లో = నీటిలో

2. ఇల్లు + కి = ఇంటికి

1. పల్లు + పైన =
2. మన్ను + లో =
3. మిన్ను + ని =
4. విల్లు + తో =
5. కన్ను + కి =
6. ఒళ్లు + మీద =

V ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది వానికి సంధి చేయండి:

ఉదా: సముద్రం + నీరు = సముద్రపు నీరు.

1. బంగారం + చెట్టు
2. కాగితం + బొమ్మ
3. విషం + నీరు

4. గుర్రం + నాడా

5. సముద్రం + జంతువులు

VI ఖాళీలను పూర్తి చేయండి :

1. ఉప్పు నుండి సోడియమూ, క్లోరీనూ ———.

2. ఈ కాలపు వింత పదార్థం ప్లాస్టిక్ క్లోరీను సహాయంతో ———.

3. ఉప్పు ఆహార పదార్థాలను దీర్ఘకాలం ———.

4. అయొడీన్ సముద్రంలోని మొక్కలలోనూ, జంతువులలోనూ ———.

5. చేపనూనె ఎముకలు ——— చాలా మంచిది.

VII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. ఉప్పును గురించి మీకేం తెలుసు?

2. సముద్రంలో ఎంత బంగారం ఉంటుందని శాస్త్రజ్ఞులు అన్నారు?

3. సముద్రపు చేపల ఉపయోగ మేమి?

4. సముద్రంలో లభించే వస్తువుల పేర్లు రాయండి?

VIII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

पनडुब्बी समुद्र के अंदर पानी में चलनेवाली एक प्रकार की युद्ध नौका है । आजकल की नौसेना में पनडुब्बी का स्थान महत्वपूर्ण है । इसके आगे के भाग का ऊपरी हिस्सा कमरे के आकार का होता है । यह शत्रु नौकाओं को नाश करने में उपयोगी है । पनडुब्बी सिर्फ युद्धों में ही नहीं बल्कि

सागर गर्भ में और ध्रुव प्रान्तों में मानव द्वारा किये जानेवाले शोधों के लिए भी बहुत सहायक है। आज के वैज्ञानिक युग में इसका उपयोग इस प्रकार के कार्यों के लिए बहुत हो रहा है। हर देश के लिए पनडुब्बियों की अधिक संख्या गर्व का कारण है।


पनडुब्बी	=	జలాంతర్గామి
कियेजानेवाले	=	జరుపబడే
शोध	=	పరిశోధనలు
वैज्ञानिक युग	=	విజ్ఞానయుగం

3. నాన్న కోసం [గేయం]

మాపు	వెక్కెక్కి	తహతహలాడు
వాచిపోవు	మాయమాటలు	మొదలుపెట్టు
టకటక	వేధించు	కదలిపోవు
గుండె	మరపించు	
భావకిరణాలు	పిల్చుకొచ్చు	
కొట్టుకొను		

"కరుణశ్రీ"
జంధ్యాల పాపయ్యశాస్త్రి.

[అర్ధరాత్రి అంధకారంలో శ్రీమతినీ చిరంజీవినీ విడిచి శోకమయమైన లోకాన్ని సముద్ధరించటం కోసం కరుణమూర్తి గౌతముడు కదలి పోతాడు. క్రమంగా కొన్నాళ్లకు గౌతముని కుమారుడు రాహులుడు పెరిగి పెద్దవాడవుతాడు. "నాన్న ఏడీ? ఎక్కడికి వెళ్లా" డని వాళ్లమ్మని వేధించటం మొదలు పెడతాడు. కన్నతల్లి యశోధరాదేవి ఎన్నో విధాల కొడుకును మాయమాటలు చెప్పి మరపింప చూస్తుంది. అందర బ్బాయిల నాన్నల్ని చూచి రాహులకుమారుని హృదయం కూడా తండ్రి దర్శనం కోసం తహతహలాడుతుంది. ఆ పసికంఠంలోనుంచి ప్రసరించిన భావ కిరణాలే యివి]



నాన్న యేడే అమ్మ !
నాన్న యేడే ?

ఎక్కడికి పోయినాడె
ఎన్నాళ్ళ కొస్తాడె
వస్తూ వస్తూ ఏమి
వస్తువులు తెస్తాడె !

రేపు వస్తాడంటు
మాపు వస్తాడంటు
చూచి చూచీ కళ్ళు
వాచి పోతున్నాయి.

నీకళ్ళలో ఇన్ని

నీటి ముత్యా లేమె ?
గుండె టక టక యిట్లు
కొట్టుకుంటుందేమె !
వెక్కెక్కి యేడుస్తు
యేమి లేదంటావు
చేతులివి చూడవే
చిక్కి పోయా యెంతో
నాన్నయేడే అమ్మ !
నాన్న యేడే?

రేపు లెన్నో పోయె
బాపూజీ రాడాయె
మాయ మాటలు చెప్పి
మరపించు తున్నావు
నన్నయిన పంపవే
నాన్న దగ్గరి కెళ్లి
అమ్మ యేడుస్తున్న
దని పిల్చు కొస్తాను

నాన్న యేడే అమ్మ !
నాన్న యేడే?

ఎక్కడికి పోయినాడె
ఎన్నాళ్లె కొస్తాడె
వస్తూ వస్తూ ఏమి
వస్తువులు తెస్తాడె ?

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. యశోధర మాయమాటలు చెప్పి రాహులుని మరపింప చూసింది.
2. రామారావు నాతో అబద్ధం చెప్ప చూశాడు.
3. నేను పిల్లల చేత పాటలు పాడింప చూశాను.
4. దొంగ నాజేబులో డబ్బు కొట్టేయ చూశాడు.

II కింది వాక్యాలలో మధ్య ఉన్న క్రియను గమనిస్తూ మౌఖిక అభ్యాసం చెయ్యండి.

1. నేను నిన్న మద్రాసు నించి వస్తూ వస్తూ కొన్ని బొమ్మలు తెచ్చాను.
2. రాముడు ఉత్తరం రాస్తూ రాస్తూ లేచి పోయాడు.
3. పిల్లలు ఆడుతూ ఆడుతూ అలిసి పోతారు.
4. సీత కథ వింటూ వింటూ నిద్రపోయింది.
5. నేను యీ దారిన పోతూ పోతూ మీ ఇంటికి వచ్చాను.

III "అని" ఉపయోగించి కింది వాక్యాలను కలపండి. మాదిరి చూడండి :

మాదిరి : అమ్మ ఏడుస్తున్నది. నేను నాన్నను పిలుచుకొస్తాను.

జవాబు : అమ్మ ఏడుస్తున్నదని నేను నాన్నను పిలుచుకొస్తాను.

1. నేను చెప్పాను. నువ్వు ఈ పని చేస్తున్నావు.
2. మాస్టగారు చెప్పారు. ఈ పాఠం చదువుతున్నాను.

3. ఆవు మన ఇంటికి వచ్చింది. నాన్నగారితో చెప్పు.

4. రాజారాంగారు లండన్ వెళ్లారు. ప్రిన్సిపాలుగారు చెప్పారు.

5. "నేను సినిమాకు వెళ్తాను". రాముడు చెప్పాడు.

IV కింది వాక్యాలలో క్రియను గమనించండి:

1. నువ్వు పాఠం చదవటం మొదలుపెట్టు.

2. నేను పాఠం చదవటం మొదలుపెడుతున్నాను.

3. రాముడు రేపు ఇంటిపని మొదలుపెడతాడు.

4. రామారావు తనపని నిన్ననే మొదలుపెట్టాడు.

5. రేపు రాముడు తనపని మొదలుపెట్టడు.

పై ఉదాహరణలాధారంగా కింది క్రియలను మీసొంత వాక్యాలలో ప్రయోగించండి:

కొట్టు నెట్టు పుట్టు
కట్టు కుట్టు

V కింది పద్యాలకు భావం సొంత మాటలలో రాయండి:

1. రేపు వస్తాడంటు
మాపు వస్తాడంటు
చూచి చూచి కళ్లు
వాచిపోతున్నాయి

2. నీకళ్లలో ఇన్ని
నీటి ముత్యా లేమె!
గుండె టక టక యిట్లు
కొట్టుకుంటుందేమె!

VI కింది ప్రశ్నలకు జవాబులు రాయండి:

1. ఈ గేయం రాసిన కవి ఎవరు?
2. రాహులుడు యశోధరను ఏమని అడిగాడు?
3. యశోధర ఏమని సమాధానం చెప్పింది?
4. రాహులుడు తండ్రితో ఏమని చెప్పి పిల్చుకొస్తానన్నాడు?

VII మీ మాతృభాషలోకి అనువాదం చెయ్యండి:

అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ లాగే ఒక గొప్ప విప్లవవీరుడు. అప్పటికి అయన వయస్సు పదహారు సంవత్సరాలు. సరిగా చదువుకోనందున పినతండ్రి గట్టిగా మందలించాడు. సీతారామరాజుకు కోపం వచ్చింది. వెంటనే పినతండ్రి ఇల్లు వదలి తుని అనే ఊరికి వెళ్లాడు. అక్కడకు సమీపంలో గోపాలపట్నం అనే గ్రామం ఉన్నది. అక్కడ రాజు పెదతల్లి ఉండేది. ఆ గ్రామానికి సమీపంలో కొండ ఒకటి ఉన్నది. దానికి సీతమ్మవారి కొండ అని పేరు. దాని మీద ఒక చిన్న గుడి ఉంది. అది రాజుకు నచ్చింది. అగుల్లో రెండు సంవత్సరాలు ఏకాంతంగా తపస్సు చేశాడు.

4. సూచీముఖిపిట్ట - కోతులు (కథ)

చలి	కప్పు	పొట్టు	బండ
కొరుకు	కుప్ప	అవస్థలు	బాదు
వళ్లు	వెచ్చబడు	ఊపిరితిత్తులు	విసుగు
రాచుకొను	దూర్చు	ఊడుగు	
మిణుగురు పురుగు	దొర్లు	మరల్చు	
పుల్లలు	తీరిపోవు	గుండె	
చెత్త	ఓపిక	తరుము	
పూడు	తిప్పలు	అందివచ్చు	

అది శీతాకాలం. చలి ఎముకలను కొరికేస్తున్నది. ఒక అడవిలో ఒక మూల కోతుల గుంపు చలి బాధ భరింప లేక, వళ్లు కాచు కొనే దారి లేక ఒక దాని కొకటి రాచు కుంటూ, కొంత శాంతి పొందుతూ వున్నవి. ఇంతలో ఒక కోతి మిణుగురు పురుగును చూసింది. ఇక చలి పోయిందని ఆశ పడింది. చుట్టూతిరిగి ఎండిన గడ్డి, ఎండుపుల్లలు, రాలిన ఆకులు అన్నీ పోగు చేసి ఆ మిణుగురు పురుగును నిప్పనని భ్రమించి పోగు చేసుకొచ్చిన చెత్తనంతా ఆ పురుగు మీద వేసి మంట చేయాలని శక్తినంతా ఉపయోగించి పూదటం ప్రారంభించాయి, ఒకటి తరువాత ఒకటి. పైన కప్పిన కుప్ప ఏవైపున

వెచ్చపడుతున్నదో, ఎటు వేడెక్కుతున్నదోనని చేతులు, కాళ్లు, తల అన్నీ ఆకుప్పలోకి దూర్చటం ప్రారంభించాయి. కొన్ని ఆ కుప్పమీద పడి దొర్లడం ప్రారంభించాయి. కొన్ని చేతులు ఆ కుప్పమీద కాసేపుపుంచి వేడెక్కినవనే భ్రమతో వళ్లంతా రాచుకోవటం ప్రారంభించాయి. వళ్లంతా వెచ్చపడినదని ఊహించుకున్నాయి. చలి తీరిపోయిందని సంతోషిస్తున్నాయి.

ఈ కోతులన్నింటిలో బాగా పెద్దదైన కోతి చలి బాధ భరింపలేక బాగాదగ్గరగా పోయి ఆ మిణుగురు పురుగు మీదనే దృష్టి లగ్నం చేసి ఓపిక కొద్దీ ఊదటం ప్రారంభిం



చింది. ఎంత ఊదినా ఒక్క నిప్పురవ్వ రాకపోయె! అప్పటికీ ఈ మర్కటములు అది నిప్పుకాదని, ఆరుతూ వెలుగుతూ వుండేదంతా అగ్నికాదని, మెరిసేదంతా బంగారం కానట్లు, గ్రహింప లేక పోయాయి. ఆ చలి బాధ అసలు విషయాన్ని గ్రహింప నివ్వ లేదు. భ్రమలో ఉన్నప్పుడు సత్యాన్ని గ్రహించటం సాధ్యం కాదు.

ఈ కోతి మూక తిప్పలు, పాట్లు, అవస్థలు అన్నీ శ్రద్ధగా గమనిస్తున్న సూచీ ముఖి పిట్ట పుణ్యానికి పోయి ప్రాణానికి తెచ్చుకున్నది. కాలం దగ్గర పడితే చావు మూడితే బుద్ధి అలానే పని చేస్తుంది. కర్మ చేయిస్తుంది ఆత్మ వినాశాన్ని కోరి తెచ్చుకుంటుంది. చెట్టు మీద కూర్చున్న పిట్టకు కాలం దగ్గరికొచ్చింది. ఈ కోతులలో నానా అవస్థపడి ఎట్లాగైనా అకుప్పను మండించాలని పట్టుదలతో ఊపిరితిత్తుల శక్తి వుడిగే దాకా ఊదు తున్న కోతి దగ్గరకు పోయి, "ఓరిపిచ్చి నాతండ్రీ, ఎందుకు అనవసరంగా ఇంత బాధ పడతావు? ఇది నిప్పుకాదు. నిప్పుపురుగు. నేతి బీరకాయ నిండీ నెయ్యి తీసిన వారెవరైనా ఉన్నారా? ఆ నిప్పుపురుగులో నిప్పుంటే ఆ మిణుగురు పురుగు అగ్ని నివ్వగలిగితే ఈ అడవి అంతా తగలబడి పోయేదికదా ఈసరికి? భగవంతుడు వాటికా శక్తి యిచ్చి వుంటే అఖిల ప్రపంచం అగ్నిదేవునికర్పణయేగదా?" అని హితవు మాటలు చెప్పింది. కోతి బుద్ధినీ కుక్కతోకను సరిచేయగల వారెవరు ఆ సృష్టికర్త తప్ప? కోతి ఆ కోతి చేష్టలను మానలేదు. కసి కొద్దీ ఇంకా గట్టిగా ఊదటం ప్రారంభించింది. ఈ సూచీముఖి పిట్టకు గుండె ఉందేగాని బుద్ధి లేదు. వినని వారికి ఎంత చెప్పితే ఏం లాభం? కంఠ శోష, శరీర శ్రమ, హృదయాందోళన తప్ప ప్రయోజనం ఏముంటుంది?

చెప్పగా చెప్పగా వినక పోతుందా అన్న ఆశతో ఆ సూచీముఖి పిట్ట చెవి దగ్గరగా వెళ్లి నూరిపోయడం ప్రారంభించింది. తన దృష్టిని ముఖ్యమైన కార్యం నుంచి మరలు స్తున్నదని, తన ఏకాగ్రతకు భంగం కలిగిస్తున్నదని, నిప్పు కాకుండా విఘ్నాలు కల్పిస్తున్నదని కోతికి ఎక్కడ లేని కోపం వచ్చింది. అసలే కోతి, అందులో కల్లు తాగిం దంటారు.

సూచీముఖిగా కూడా పేరుపొందిన ఈ పిట్ట విడవక చెవులో నూరిపోయడం ప్రారంభించింది. అన్ని మర్కటములకూ అసలు విషయం తెలిసింది. "వినదగు నెవ్వరు చెప్పిన, వినినంతనె వేగపడక వివరింప దగున్" అని ఈ రోజులలో ఆలోచన చేసే వాళ్లెవరు?



కోతులన్నీ ఏక కంఠంతో "మా వ్యవహారంలో తలదూర్చకు. నీవు పోయి

నీపని చూచుకో. నీ ఉపదేశం, నీ సలహా మాకవసరం లేదు. అడిగిన వారి కెవరికైనా చెప్పు" అని అన్నా సూచీముఖి వినలేదు. మృత్యుదేవత తరుము కొస్తున్నది. వేరొక మంచి ఆలోచన రాదు. సూచీముఖి కోతుల మాటలు వినక అదే ఉపదేశాన్ని వినిపిస్తూ ఉంది. అందరికీ విసుగు పుట్టింది. ఆ మొదటి కోతి భరింపలేక పోయింది. చేతి కంది వచ్చిన ఆ సూచీముఖి పిట్టను ప్రక్కనున్న బండ కేసి బాదింది. మిగతా కోతులూ వాటి కసి తీర్చుకునేందుకు ఆ చచ్చిన పిట్టనే చావ బాదాయి. కోతుల చలి తీరకపోయినా ఈ మిణుగురు మంట చేయక పోయినా ఈ పక్షి సంహారంలో మర్కటములు అసలు విషయాన్ని మరచి పోయాయి. సూచీముఖి మాత్రం బుద్ధి లేనివాళ్లకు కొంతన్నా బుద్ధి చెప్పాలన్న పవిత్రాశయానికి ప్రాణాలు అర్పించింది.

నీతి : భక్తి విశ్వాసాలతో అడిగిన వారికే సలహా యివ్వాలి. ఉపదేశం చెయ్యాలి. అయాచితులకు ఏ దానమూ తగదు.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. అగ్ని ఇవ్వగలిగితే ఈ అడివంతా తగలబడి పోయేది కదా!
2. మీరు డబ్బు సంపాదించగలిగితే సుఖంగా జీవిస్తారు.
3. మీరు కష్టపడి పని చేయగలిగితే డబ్బు సంపాదిస్తారు.
4. ప్రదీప్ రేపు రాగలిగితే నేను మా ఊరికి వెళ్తాను.

5. నేను సాయంత్రం హాస్టలుకు వెళ్లగలిగితే మీ తమ్ముణ్ణి చూస్తాను.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. కోతుల చలి తీరినా తీరక పోయినా పిట్ట మాత్రం చచ్చి పోయింది.
2. రమేశ్ అడిగినా అడగక పోయినా వాళ్ల అమ్మ వాడికి డబ్బు ఇస్తుంది.
3. మీరు విన్నా వినకపోయినా మాస్టరుగారు మాత్రం పాఠాలు చెప్తారు.
4. అన్ని చపాతీలు తిన్నా తినక పోయినా కనీసం రెండు చపాతీయలయినా తినండి.
5. ఈ రోజు నువ్వు వచ్చినా రాకపోయినా నేను మాత్రం సినిమాకు వెళ్తాను.

III ఉదాహరణ చూడండి. ఆ విధంగా కిందివానిని కలపండి :

ఉదా : సూచీముఖి పిట్టకు గుండె ఉంది. దానికి బుద్ధి లేదు.

జవాబు : సూచీముఖి పిట్టకు గుండె ఉందేగాని బుద్ధి లేదు.

1. రామరావు తెలివిగలవాడు. ఆయన చదవరు.
2. మా ఊరికి రోడ్డు ఉంది. బస్సులురావు.
3. నాదగ్గర పుస్తకం ఉంది. దాన్ని ఇంకా చదవలేదు.
4. మానవులంతా ఒకటి. వాళ్ల బుద్ధులు మాత్రం వేరు.

IV కింద కొన్ని ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. అవి మనకు ప్రశ్నల లాగా కనిపించినా వాటికి జవాబులు ఇవ్వకుండానే అవి మనకు సమాధానాన్ని స్ఫురింప జేస్తాయి. భావం మనకు తెలుస్తుంది. ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది ప్రశ్నలకు భావం రాయండి:

ఉదా: 'వినదగు నెవ్వరు చెప్పిన, వినినంతనె వేగపడక వివరింప దగున్' అని ఈ రోజులలో ఆలోచన చేసే వాళ్లెవరు?

భావం: అలా ఆలోచించేవాళ్లు ఎవరూ లేరు.

1. హిమాలయా పర్వతాల కంటె ఎత్తైన పర్వతాలు ఎక్కడ ఉన్నాయి?
2. ఈ రోజుల్లో ఇతరుల బాగు కోరే వాళ్లెవరు?
3. అడగని వారికి సలహాలిస్తే లాభమేమి?
4. వినని వారికి ఎంత చెప్పితే ఏంలాభం?

V కింది వానిని వివరించండి:

1. ఆరుతూ వెలుగుతూ ఉండేదంతా అగ్ని కాదు, మెరిసేదంతా బంగారం కాదు.
2. భ్రమలో ఉన్నప్పుడు సత్యాన్ని గ్రహించటం సాధ్యంకాదు.
3. నేతి బీరకాయ నుంచి నెయ్యి తీసిన వారెవరైనా ఉన్నారా?
4. కోతి బుద్ధిని కుక్క తోకలను సరిచేయగల వారెవరు?
5. అసలే కోతి అందులో కల్లు తాగింది.

VI కింది వానిని సొంత వాక్యాలలో ఉపయోగించండి :

పోగు చేయు	కసితీర్చుకొను
కోరితెచ్చుకొను	ప్రాణాలు అర్పించు
చెవిలోనూరిపోయు	సలహా ఇచ్చు
అసలు విషయం	

VII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. కోతులు మంట చేయడానికి ఏం చేశాయి?
2. సూచీముఖిపిట్ట నిప్పును ఊదు తున్న కోతితో ఏమని చెప్పింది?
3. కోతికి కోపం ఎందుకు వచ్చింది?
4. కోతులన్నీ ఏక కంఠంతో సూచీముఖి పిట్టతో ఏమని చెప్పాయి?

VIII మాతృభాషలోకి అనువాదం చెయ్యండి.

स्वास्थ्य

बीमार व्यक्ति अपने लिए और समाज के लिए भार है। वह अपना काम खुद नहीं कर सकता और दूसरों को भी अपने काम करने का पूरा समय नहीं मिलता क्योंकि वे उसकी देखभाल में लगे रहते हैं। इससे अपने और अपनों का ही नहीं देश का भी अहित होता है। क्योंकि हर व्यक्ति के काम करने से ही देश की उन्नति संभव है। इसलिए हर व्यक्ति का कर्तव्य है कि वह अपनी तंदुरुस्ती ठीक रखें। इसके लिए उपयुक्त आरोग्य–नियमों का पालन करना जरूरी है।

इस दिशा में टीका लगवाना और सरकार की ओर से दी जानेवाली सहायता लेना हर नागरिक का प्रथम कर्तव्य है। शरीर ठीक रहता है तो मन भी ठीक रहता है। यदि हर एक के मन और शरीर तंदुरुस्त हैं तो देश की अच्छी प्रगति हो सकती है।

तंदुरुस्ती = ఆరోగ్యం

अपना = తన

अपनों को = తనవాళ్లకు

उपयुक्त = సరియైన

जरूरी = అవసరం

5. బుర్ర కథ

జాతీయ జీవితం	ఎన్నికలు	ప్రజానీకం
తండోప తండంబు	అందజేయు	మోగించు
ముడివేసుకుపోవు	కరువుకాటకాలు	సుబోధకం

తెలుగు వారి జాతీయ జీవితంలో బుర్ర కథకు ఒక విశేష స్థానం ఉంది. ఎక్కడైనా బుర్ర కథ ఉంది అంటే గ్రామీణ ప్రజలు తండోప తండాలుగా బళ్లు కట్టు కొని బయలు దేరుతారు. బుర్ర కథ అంటే ఆంధ్రదేశంలో అందరికీ బాగా తెలుసు. బుర్ర కథను "తందాన తాన కథ" అని, "జంగాల కథ" అని కూడ అంటారు.

బుర్ర కథ ముగ్గురు వ్యక్తులు కలిసి చెబుతారు. అందులో ప్రధాన కథకుడు కథ చెబుతాడు. అతను తంబూరా ఉపయోగిస్తాడు. ఆ తంబూరా తయారు చేయడానికి ఉపయోగించే బుర్రను బట్టి ఈ కథకు 'బుర్ర కథ' అనే పేరువచ్చిందనవచ్చు. మిగిలిన ఇద్దరు వ్యక్తులు మట్టితో చేసిన కూజా ఆకారం గలిగి ఒక వైపు మృదంగం లాగా మోగించడానికి వీలుగా తయారు చేయబడిన వాయిద్యాన్ని ఉపయోగిస్తారు. వాటిని గుమ్మెతలు అని కూడా అంటారు. ఈ గుమ్మెతలు పట్టుకొన్న వారు ప్రధాన కథ కుడికి సహాయకులుగా ఉంటారు. కథలో ఆసక్తిని పెంచటానికి ప్రశ్నలు అడుగుతూ ఉంటారు.



హాస్యాన్ని కూడా అంద జేస్తూ ఉంటారు. వారు అడుగడుగునా "తందాన తాన" అంటూ ఉంటారు. కాబట్టి ఈ కథను "తందాన తాన క" అని అంటారు.

ఈ బుర్ర కథలకు కరుణరసం లేదా వీర రసం ప్రధానంగా ఉంటుంది. వీరుల గాథలకు బుర్ర కథలలో ప్రాముఖ్యం ఉంటుంది. పల్నాటియుద్ధం, బొబ్బిలి యుద్ధం, కాటమరాజు కథ, అల్లూరి సీతారామరాజు కథ మొదలగు ప్రాంతీయ వీరగాథలు, ఝాన్సీ

లక్ష్మీబాయి, రాణాప్రతాప సింగ్, పృథ్వీరాజు మొదలైన జాతీయ వీరుల కథలు బుర్ర కథలుగా ఆంధ్ర దేశంలో చెబుతారు.

అంతేగాక కరువు–కాటకాలు వచ్చినప్పుడు ప్రజల కష్టాలను కథలుగా రాసి బుర్రకథ చెబుతారు. ఆ కథ చెప్పే విధానంలోనే ప్రజల మనస్సులను మార్చే శక్తి ఉంటుంది. ఆ విధంగా నిధులు వసూలు చేయడానికి కూడా బుర్ర కథను సాధనంగా ఉపయోగిస్తున్నారు.

ఆధునిక యుగంలో ఎన్నికలలో బుర్రకథకు ప్రధాన స్థానం ఉంది. ఆంధ్ర దేశంలో పార్టీలు తమ తమ ఎన్నికల ప్రణాళికలను తెలియ జేయడానికి బుర్ర కథను ప్రధాన సాధనంగా ఉపయోగిస్తున్నాయి.

ఆకాశవాణి కూడా కుటుంబ నియంత్రణం మొదలైన విషయాలు బుర్ర కథల ద్వారా ప్రజాసమూహానికి అందజేస్తున్నది.

జనులకు ఆకర్షణీయమైన విధంగా కథ చెప్పే పద్ధతి, ఏ విషయాన్నయినా చెప్ప డానికి వీలు, బుర్రకథలను ప్రసిద్ధం చేయడానికి ముఖ్య సోపానాలు. సమాజ కళ్యాణార్థమై కూడా ఏ విషయాన్నయినా బుర్ర కథ ద్వారా చెప్పవచ్చు. ఇది ఆ బాల గోపాలానికి సంతోషాన్ని కలిగిస్తుంది. నిరక్షరాస్యులకు సామాన్య ప్రజానీకానికి బుర్ర కథలు ఆకర్షణీయమైనవేగాక సుబోధకంగానూ సార్థకంగానూ ఉంటాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే బుర్ర కథ ఆంధ్ర ప్రజాజీవితంతో ముడివేసుకు పోయిన ఒక మహత్తర మైన కళ.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. కరువులు వచ్చినప్పుడు ప్రజల కష్టాలను కథలుగా రాసి బుర్రకథ చెబుతారు.

2. నేను మద్రాసు వచ్చినప్పుడు అక్కడ మిమ్మల్ని కలిశాను.

3. నీవు పరీక్ష పాసయినప్పుడు నాకు మంచి టీ పార్టీ ఇచ్చావు.

4. మీరు ఆ విషయం చెప్పినప్పుడు నేను మీ ఇంటిలో ఉన్నాను.

5. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు లార్డ్ మౌంటు బాటన్ గవర్నరు జనరలుగా ఉన్నారు.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. బుర్ర కథలకు కరుణరసం లేదా వీరరసం ప్రధానంగా ఉంటుంది.

2. నీవు నాకు రెండు రూపాయలైనా ఇవ్వు లేదా అన్నమైనా పెట్టు.

3. విద్యార్థులు సినిమాలైనా చూస్తారు లేదా ఆటల మైదానంలోనైనా తమ కాలం గడుపుతారు.

4. రాముడు ఇప్పుడు ఉంటే ఇంట్లో ఉంటాడు లేదా సినిమాహాల్లో ఉంటాడు.

III కింది విశేషణాలనూ నామ వాచకాలను గమనించండి. పట్టికలో కొన్ని ఖాళీలు ఉన్నాయి. ఆఖాళీలను పూర్తి చేసి తర్వాత కనీసం ప్రతియొక్క రూపాన్ని సొంత వాక్యాలలో ఉపయోగించండి. కనీసం 5 వాక్యాలు రాయండి.

	విశేషణ రూపాలు		నామవాచక రూపాలు	
నల్ల	నల్లని	నల్లటి	నల్లన	నలుపు
పుల్ల	—	—	పుల్లన	—
—	తెల్లని	తెల్లటి	—	—
ఎర్ర	—	—	—	ఎరుపు
పచ్చ	—	పచ్చటి	—	పసుపు

IV కింది వానిని సొంత వాక్యాలలో ప్రయోగించండి :

తండోపతండాలు	ముడివేసుకుపోవు
ముఖ్యసోపానాలు	మనస్సులను మార్చు
ఆసక్తిని పెంచు	ప్రసిద్ధం చేయు

V కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. బుర్ర కథకు గల ఇతర పేర్లేవి ?
2. బుర్ర కథ చెప్పడానికి ఉపయోగించే సాధనాలు ఏవి ?
3. బుర్ర కథకు ఆంధ్రదేశంలో ప్రసిద్ధ మైన కథలేవి ?
4. ఆధునిక కాలంలో బుర్రకథ ఎలా ఉపయోగ పడుతున్నది ?

VI మీ ప్రాంతంలో విశేష ఆదరణ పొందిన కళను గురించి 15 వాక్యాలలో రాయండి.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

काँचीपुर का विद्यापीठ पल्लव राजाओं के समय देश भर में प्रसिद्ध हुआ था। देश के कोने कोने से छात्र वहाँ अते थे। वहाँ चतुर्विद्याएँ, त्रयी (तीनों वेद), वार्ता (अर्थशास्त्र), दण्डनीति (राजकीय शास्त्र) आदि पढ़ाये जाते थे। हुयानत्सांग जब भारत आया तब पल्लव राजा नरसिंह वर्मा राज्य कर रहे थे। उन्होंने लिखा है कि काँचीपुर में सौ संघाराम अस्सी मंदिर और दस हजार भिक्षु हैं। इतना ही नही उन्होंने यह भी बताया है कि नलंदा विश्वविद्यालय के आचार्य धर्मपाल का जन्मस्थान भी काँचीपुर ही है।

कोने कोने से = మారుమూలలనించి

जन्म स्थान = జన్మస్థలం

इतना ही नहीं = ఇంతేకాకుండా

राज्य करना = రాజ్యంచేయు



ఈ రాజ్యం పెరిగి పెద్దదై క్రీ. శ. 1509 నాటికి కొంత బలపడింది. ఆ సంవత్సరం లోనే శ్రీ కృష్ణ దేవ రాయలు ఈ రాజ్యానికి రాజయ్యాడు. ఈయన తుళువ వంశానికి చెందినవాడు. ఇతని తండ్రి నరస నాయకుడు. తల్లి నాగాంబ. ఈతని పరి పాలనా కాలాన్ని చరిత్రలో స్వర్ణ యుగమని చెప్ప వచ్చు.

శ్రీ కృష్ణదేవరాయలు రాజ్యానికి వచ్చిన సంవత్సరమే చైత్ర యాత్ర ప్రారంభించాడు.

ఆయన చాలా మంది రాజులను జయించి తన రాజ్యాన్ని సామ్రాజ్యం చేశాడు. అప్పటి నుండియే విజయనగర రాజ్యం విజయనగర సామ్రాజ్యమయింది. ఈ రాజ్య విస్తరణలో శ్రీకృష్ణదేవరాయలకు అన్ని విధాలా సహకార మొనరించినవాడు, రాజనీతి కుశలుడు అయిన మహామంత్రి తిమ్మరసు. ఆయన యుగంధరుడు, చాణుక్యుల కోవకు చెందినవాడు. ఆయన్ను రాయలు ప్రేమతో అప్పాజీ అని పిలిచేవాడట.

శ్రీ కృష్ణదేవరాయలు ఒరిస్సాలోని కటకం వరకూ రాజ్యాన్ని విస్తరింప జేశాడు. కటకం ప్రభువైన ప్రతాపరుద్ర గజపతి కుమార్తె చిన్నా దేవిని కూడా వివాహం చేసుకొన్నాడు.

శ్రీ కృష్ణదేవరాయలు ఎంత వీరుడో అంత సాహిత్యంపై ఆసక్తిగలవాడు. అయన అనేక మంది కవులకు ఆస్థానంలో ఆశ్రయం ఇచ్చాడు. ఆయన ఆస్థానంలో "అష్టదిగ్గజాలు" అని ప్రసిద్ధిపొందిన కవులు ఎనిమిది మంది ఉండేవారు. వారిలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి మొదలైనవారు ముఖ్యులు. తెనాలి రామకృష్ణుడు కూడా అయన ఆశ్రయంలో ఉండేవాడు. కవులకాశ్రయం ఇవ్వడమే కాకుండా తాను కూడా అనేక సంస్కృత గ్రంథాలు రచించాడు. కానీ అవి దొరకడం లేదు. ఆయన రచించిన "ఆముక్త మాల్యద" అనే తెలుగు కావ్యం మాత్రం ఉన్నది. ఇది తెలుగు భాష అదృష్టం. ఇది తెలుగు కావ్యాలలో చాల ప్రౌఢమయింది. "దేశ భాషలందు తెలుగు లెస్స" అని ఈ గ్రంథంలోనే ఆయన చెప్పాడు. సాహిత్య చర్చలు జరపడానికి ఒక భవనాన్ని ఆయన నిర్మించాడు. దాని పేరు "భువన విజయము". లలితకళలందు కూడా రాయలకు ఆసక్తి ఎక్కువ.

రాయలు ప్రజలను చాలా ప్రేమతో చూచుకొన్నాడు. ప్రజల సౌకర్యార్థం ఆయన ఎన్నో పనులు చేశాడు. వ్యవసాయానికై ఆయన కట్టించిన చెరువులు ఇప్పటికీ ఉన్నాయి.

శ్రీ కాళహస్తిలోని ఈశ్వరాలయంలో ఉన్న శతస్తంభ మంటపాన్ని, తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో సహస్రస్తంభ మంటపాన్ని, శ్రీ శైలంలోని మల్లికార్జునస్వామి రథోత్సవ మార్గంలో ఉన్న మంటపాలను ఆయన నిర్మింప జేశాడు. అంతేగాక అనేక దేవాలయాలకు దాన ధర్మాలు చేశాడు. ఆయన వైష్ణవ భక్తుడైనప్పటికీ ఇతర మతాలను నిరసింప లేదు.

VI మీ ప్రాంతంలో విశేష ఆదరణ పొందిన కళను గురించి 15 వాక్యాలలో రాయండి.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

काँचीपुर का विद्यापीठ पल्लव राजाओं के समय देश भर में प्रसिद्ध हुआ था। देश के कोने कोने से छात्र वहाँ अते थे। वहाँ चतुर्विद्याएँ, त्रयी (तीनों वेद), वार्ता (अर्थशास्त्र), दण्डनीति (राजकीय शास्त्र) आदि पढ़ाये जाते थे। हुयानत्सांग जब भारत आया तब पल्लव राजा नरसिंह वर्मा राज्य कर रहे थे। उन्होंने लिखा है कि काँचीपुर में सौ संघाराम अस्सी मंदिर और दस हजार भिक्षु हैं। इतना ही नही उन्होंने यह भी बताया है कि नलंदा विश्वविद्यालय के आचार्य धर्मपाल का जन्मस्थान भी काँचीपुर ही है।

कोने कोने से	=	మారుమూలలనుంచి
जन्म स्थान	=	జన్మస్థలం
इतना ही नहीं	=	ఇంతేకాకుండా
राज्य करना	=	రాజ్యంచేయు

6. శ్రీ కృష్ణదేవరాయలు

చెందు	విస్తరణ	మంటపం	ఆక్రమించు
ఒనరించు	నిరసించు	శంకుస్థాపన	కోవ
సమరం	ప్రారంభోత్సవం	చెరువు	లెస్స
పునాది	ఆసక్తి	కీర్తి శేషుడు	బలపడు
ప్రౌఢము	జైత్రయాత్ర	సాకర్యం	

శ్రీ కృష్ణదేవరాయలు ఆంధ్ర ప్రాంతాన్ని పాలించిన రాజులలో పేరెన్నిక గన్న వాడు. విజయనగర రాజులలో ముఖ్యుడు. విజయనగర సామ్రాజ్యాన్ని నాలుగు రాజ వంశాలు పాలించాయి. అవి సంగమ వంశం, సాళువ వంశం, తుళువ వంశం, అర్వీటి వంశం.

సంగమ వంశానికి చెందిన హరిహరరాయలు అతని తమ్ముడు బుక్కరాయలు హిందూసామ్రాజ్యాన్ని స్థాపించాలను కొన్నారు. అప్పుడు ముస్లింలు దక్షిణ ప్రాంతాలను ఆక్రమించు కొంటున్నారు. ఆ సమయంలో అన్నదమ్ములు ఇద్దరు విద్యారణ్య స్వామి వారి ఆశీర్వాదంతో తుంగభద్రానదీ తీరాన విజయనగర సామ్రాజ్యానికి శంఖుస్థాపన చేశారు. ఆ ప్రారంభోత్సవం క్రీ. శ. 1336 లో జరిగింది. ఆ రోజునే హిందూ ధర్మ రక్షణకు పునాది వేయబడింది.



ఈ రాజ్యం పెరిగి పెద్దదై క్రీ. శ. 1509 నాటికి కొంత బలపడింది. ఆ సంవత్సరం లోనే శ్రీ కృష్ణ దేవ రాయలు ఈ రాజ్యానికి రాజయ్యాడు. ఈయన తుళువ వంశానికి చెందినవాడు. ఇతని తండ్రి నరస నాయకుడు. తల్లి నాగాంబ. ఈతని పరిపాలనా కాలాన్ని చరిత్రలో స్వర్ణ యుగమని చెప్ప వచ్చు.

శ్రీ కృష్ణదేవరాయలు రాజ్యానికి వచ్చిన సంవత్సరమే జైత్ర యాత్ర ప్రారంభించాడు.

అయన చాలా మంది రాజులను జయించి తన రాజ్యాన్ని సామ్రాజ్యం చేశాడు. అప్పటి నుండియే విజయనగర రాజ్యం విజయనగర సామ్రాజ్యమయింది. ఈ రాజ్య విస్తరణలో శ్రీ కృష్ణదేవరాయలకు అన్ని విధాలా సహకార మొసరించినవాడు, రాజనీతి కుశలుడు అయిన మహామంత్రి తిమ్మరసు. అయన యుగంధరుడు, చాణుక్యుల కోవకు చెందినవాడు. అయన్ను రాయలు ప్రేమతో అప్పాజీ అని పిలిచేవాడట.

శ్రీ కృష్ణదేవరాయలు ఒరిస్సాలోని కటకం వరకూ రాజ్యాన్ని విస్తరింప జేశాడు. కటకం ప్రభువైన ప్రతాపరుద్ర గజపతి కుమార్తె చిన్నా దేవిని కూడా వివాహం చేసుకొన్నాడు.

శ్రీ కృష్ణదేవరాయలు ఎంత వీరుడో అంత సాహిత్యంపై ఆసక్తిగలవాడు. ఆయన అనేక మంది కవులకు ఆస్థానంలో ఆశ్రయం ఇచ్చాడు. ఆయన ఆస్థానంలో "అష్టదిగ్గజాలు" అని ప్రసిద్ధిపొందిన కవులు ఎనిమిది మంది ఉండేవారు. వారిలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి మొదలైనవారు ముఖ్యులు. తెనాలి రామకృష్ణుడు కూడా ఆయన ఆశ్రయంలో ఉండేవాడు. కవులకాశ్రయం ఇవ్వడమే కాకుండా తాను కూడా అనేక సంస్కృత గ్రంథాలు రచించాడు. కానీ అవి దొరకడం లేదు. ఆయన రచించిన "ఆముక్త మాల్యద" అనే తెలుగు కావ్యం మాత్రం ఉన్నది. ఇది తెలుగు భాష అదృష్టం. ఇది తెలుగు కావ్యాలలో చాల ప్రౌఢమయింది. "దేశ భాషలందు తెలుగు లెస్స" అని ఈ గ్రంథంలోనే ఆయన చెప్పాడు. సాహిత్య చర్చలు జరపడానికి ఒక భవనాన్ని ఆయన నిర్మించాడు. దానిపేరు "భువన విజయము". లలితకళలందు కూడా రాయలకు ఆసక్తి ఎక్కువ.

రాయలు ప్రజలను చాలా ప్రేమతో చూచుకొన్నాడు. ప్రజల సౌకర్యార్థం ఆయన ఎన్నో పనులు చేశాడు. వ్యవసాయానికై ఆయన కట్టించిన చెరువులు ఇప్పటికీ ఉన్నాయి.

శ్రీ కాళహస్తిలోని ఈశ్వరాలయంలో ఉన్న శతస్తంభ మంటపాన్ని, తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో సహస్రస్తంభ మంటపాన్ని, శ్రీ శైలంలోని మల్లికార్జునస్వామి రథోత్సవ మార్గంలో ఉన్న మంటపాలను ఆయన నిర్మింప జేశాడు. అంతేగాక అనేక దేవాలయాలకు దాన ధర్మాలు చేశాడు. ఆయన వైష్ణవ భక్తుడైనప్పటికీ ఇతర మతాలను నిరసింప లేదు.

ఆయన సాహిత్యంలోనూ సమరం లోనూ అసమానుడు. కాబట్టి ఆయన "సాహితీ సమరాంగణ చక్రవర్తి" అని పిలువ బడ్డాడు. భోజుడు కాళిదాసు మొదలగు కవులను ఆదరించి సంస్కృతాన్ని పోషించాడు. ఆ విధంగానే రాయలు తెలుగు కవులను ఆదరించాడు. కాబట్టి "ఆంధ్ర భోజుడు" అని తెలుగువారు ఆయన్ను కీర్తించారు.

శ్రీ కృష్ణ దేవరాయలు క్రీ. శ. 1529 సంవత్సరంలో కీర్తి శేషుడైయ్యాడు.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి:

1. హరిహరరాయలు బుక్కరాయలు హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించాలను కొన్నారు.

2. నేను ఈ రోజు సినిమా చూడాలను కొంటున్నాను.

3. మా ఇంట్లో నిన్న దొంగతనం జరిగింది. ఈ రోజు నేను పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టు ఇవ్వాలను కొంటున్నాను.

4. రామరావుకు ఈ రోజు డబ్బు వచ్చింది. ఆ డబ్బుతో అతను ఒక మంచి సైకిలు కొనాలను కొంటున్నాడు.

5. నాకు పరీక్షలో మొదటి శ్రేణి రావాలి. అందు కోసం ఇప్పటి నించి బాగా చదవాలను కొంటున్నాను.

II మౌఖిక అభ్యాసం చెయ్యండి:

1. శ్రీ కృష్ణదేవరాయలు ఎంత వీరుడో అంత సాహిత్యంపై ఆసక్తిగలవాడు.
2. హిమాలయా పర్వతాలు ఎంత ఉన్నత మైనవో భారతీయులకు అంత పవిత్ర మైనవి.
3. సురేశ్ ఎంత తెలివైన వాడో అంత సోమరి కూడా.
4. ప్రకాశం పంతులుగారిలో ఎంత ధైర్యం ఉందో అంత సాహసం గూడా ఉంది.
5. శ్రీరాముడు ఎంత దయామయుడో అంత వీరుడు.

III మాదిరి చూడండి. ఆ విధంగా కింది వాక్యాలను కలపండి:

మాదిరి: 1. శ్రీకృష్ణదేవరాయలు కవులకు ఆశ్రయం ఇచ్చాడు.

2. తాను కూడా అనేక సంస్కృత గ్రంథాలు రచించాడు.

జవాబు: శ్రీకృష్ణదేవరాయలు కవులకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా తాను కూడా అనేక సంస్కృత గ్రంథాలు రచించాడు.

A 1. ప్రకాశంగారికి శ్రీ హనుమంతరావునాయుడు గారు చదువుకోడానికి డబ్బు ఇచ్చారు.

2. ఆయన అతనికి భోజన వసతి కూడా కల్పించారు.

B 1. తిమ్మరసు శ్రీకృష్ణదేవరాయలకు చదువు చెప్పారు.

2. తిమ్మరసు ఆయన దగ్గర మహామంత్రిగా ఉన్నాడు.

C 1. నేను పూరీలో జగన్నాథ స్వామిని దర్శించాను.

2. పూరీ దగ్గర ఉన్న కోణార్క సూర్యమందిరం చూశాను.

IV ఉదాహరణలో చూపిన విధంగా కింది వాక్యాలను మార్చండి :

ఉదా : హిందూ ధర్మరక్షణకు పునాది వేశారు.

జవాబు : హిందూ ధర్మరక్షణకు పునాది వేయబడింది.

1. నేను పది పుస్తకాలు చదివాను.
2. రాయలను ఆంధ్రభోజుడని పిలిచారు.
3. ప్రజల సౌకర్యార్థం రాయలు ఎన్నో పనులు చేశారు.
4. విజయనగర సామ్రాజ్యాన్ని నాలుగు రాజ వంశాలు పాలించాయి.
5. తుంగభద్రా నదీ తీరాన విజయనగర సామ్రాజ్యానికి శంఖుస్థాపన చేశాడు.

V కింది నామ వాచకాలను క్రియలుగా మార్చి వానిని మీ సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఉదా : ఉదయం – ఉదయించు

ప్రారంభం	జయం	ఆశ్రయం
ప్రేమ	ఆదరం	ఉపయోగం
కీర్తి	విమర్శ	స్వీకారం

VI కింది జాతీయాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి :

పేరెన్నికగను	కీర్తిశేషుడవు
సహకారమొనరించు	కీర్తించు

VII కింద A గ్రూపులో ఇచ్చిన పదాలకు B గ్రూపులో అర్థాలు ఇవ్వబడ్డాయి వాటిని జతపరచండి :

A గ్రూపు	B గ్రూపు
వివాహం	గట్టు
లెస్స	తరహా
నిర్మించు	పెళ్లి
కోవ	బాగు
సమరం	కట్టు
తీరం	యుద్ధం
	గుడి

VIII ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. విజయనగర రాజ్యాన్ని ఎన్ని రాజవంశాలు పాలించాయి? అవి ఏవి?
2. శ్రీకృష్ణదేవరాయల తల్లిదండ్రులెవరు? ఆయన ఏ రాజవంశానికి చెందిన వాడు?
3. శ్రీకృష్ణదేవరాయలు సాహిత్యాన్ని ఎలా పోషించాడు?
4. శ్రీ కృష్ణదేవరాయలు ఏ విధంగా రాజ్యం చేశాడు?

IX తెలుగులోకి అనువాదం చెయ్యండి :

भारत अनेक धर्मों का संगम है । उनमें जैन धर्म भी एक है । वर्धमान महावीर जैन धर्म के प्रवर्तक हैं । जैनों को यज्ञ-यागादि में विश्वास नहीं हैं । उनका विश्वास है कि अनशन व्रत रखने से मन शुद्ध और निर्मल होता है । वे अहिंसा और जीवों के प्रति दया की भावना को प्रधानता देते हैं । जैन धर्म में दिगंबर और श्वेतांबर नामक दो सम्प्रदाय हैं । इन के धर्म गुरु अपने मुँह पर कपड़ा बाँधते हैं । जैन धर्मावलंबी सूर्यास्त के बाद खाना नहीं खाते । जैनों के धर्म ग्रंथ आगम कहलाते हैं ।

धर्म = మతం		अनशनव्रत = ఉపవాసం	
संगम = సంగమస్థళం		प्रधानता = ప్రాముఖ్యం	
विश्वास = నమ్మకం		वर्ग = వర్గాలు	

धर्मावलंबी = మతాన్ని అవలంబించేవాళ్లు

7. లేఖలు

ప్రభుత్వం	జాలం	తెలియబరచిన	తిరుగుటపా
ఆవశ్యకం	ఆశీస్సు	విధేయుడు	పథకం
భావించు	సహకారపద్ధతి	అంశాలు	ఇకపోతే
చర్చ	పేర్కొనదగిన		

రోహతక్
6–2–1976

గౌరవ నీయులైన మాష్టరుగార్కి నమస్కారములు,

నేను హరియాణాలో 10వ తరగతి విద్యార్థిని. 7, 8, 9 తరగతులలో తెలుగు రెండవ భాషగా తీసుకొని మంచి మార్కులతో పాసయినాను. ఈ సంవత్సరం కూడా తెలుగు చదువు తున్నాను. నేను మూడు సంవత్సరాల్లో తెలుగు చదవటం రాయటం బాగానేర్చుకున్నాను. ఈ సంవత్సరాంతంలో మాకు ప్రభుత్వ పరీక్షలున్నాయి. తెలుగు బాగా అభివృద్ధి చేసుకోవాలని వుంది. అందుకోసం నేను కొన్నిదిన పత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు తెప్పించు కోవాలను కుంటున్నాను. మా ప్రాంతం తెలుగు ప్రాంతానికి చాలాదూరంలో ఉంది. కాబట్టి ఇక్కడికి తెలుగు పత్రికలేవీ రావటం లేదు. నాకు ఏ ఏ పత్రికలు మంచివో తెలియదు.

మీరు నాయందు దయ వుంచి తెలుగు ప్రాంతంలో ప్రచురింప బడే తెలుగు పత్రికలను తెలియజేస్తే నేను, నామిత్రులూ చందాలు వేసుకొని రెండో మూడో పత్రికలు తెప్పించుకొని అందరూ చదువుకొంటాం.

మీరు వెంటనే తిరుగు టపాలో నాకు పై సమాచారం అంద జేస్తారని భావిస్తున్నాను.

అనేక నమస్కారములతో

ఇట్లు
తమ విధేయుడు.
ప్రకాశ్ చంద్

చిరునామా

డా॥ యద్దనపూడి వెంకటరమణరావు
లెక్చెరరు, దక్షిణప్రాంత భాషా కేంద్రం
భారతీయ భాషా పీఠం మానస గంగోత్రి,
మైసూరు—570006

మైసూరు
10—2—1976

చిరంజీవి ప్రియమైన ప్రకాశ్ చంద్‌కు
ఆశీస్సులు.

నీవు రాసిన జాబు చేరింది. తెలుగు నేర్చుకోవాలనే నీ అసక్తి చూసి చాలా సంతోషమయింది. ఏదైనా భాష బాగా నేర్చుకోవాలంటే పత్రికలు ముఖ్యంగా చదవాలి. పత్రికలోని భాష జనసాధారణ భాషకు దగ్గరగా ఉంటుంది. నిత్య జీవితంలో ఉప

యోగపడే ఎన్నో అంశాల గురించి పత్రికలలో చర్చలు ఉంటాయి. నూతన రాజకీయ, ఆర్థికాది విషయాలు చర్చింపబడి వుంటాయి. పత్రికలు చదివితే ఆ విషయాలను గురించి చర్చించటానికి కావలసిన పదజాలం, భాష బాగావస్తాయి. ముఖ్యంగా మాతృభాషగాని వేరొక భాషను నేర్చుకొనే వారికి పత్రికలు చదవడం చాలా అవశ్యక.

నీవు ఒక మంచి పథకం గురించి రాశావు. విద్యార్థులలో అలాంటి సహకార భావన ఉండటం చాలా అవసరం. నలుగురు విద్యార్థులు కలిసి రెండు మూడు రకాల పత్రికలు తెప్పించుకొంటే అందరూ సహకార పద్ధతిని చదువుకోవచ్చు. అంతేగాక ఆర్థికంగా ఎక్కువ కష్టమూ ఉండదు.

ఇకపోతే అసలు విషయాని కొద్దాం. తెలుగులో చాలా దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు ఉన్నాయి. కానీ అందులో ముఖ్యంగా పేర్కొన దగినవి కిందివి.

పత్రికల పట్టి

దినపత్రికలు :	ఆంధ్రపత్రిక,	ఆంధ్రప్రభ,	ఆంధ్రజ్యోతి
వారపత్రికలు :	ఆంధ్రపత్రిక,	ఆంధ్రప్రభ,	ఆంధ్రజ్యోతి
మాసపత్రికలు :	చందమామ,	బాలమిత్రి,	బొమ్మరిల్లు

దినపత్రికలలో రోజూ జరిగే సమాచారాలు ఉంటాయి. వారపత్రికలలో కథలు, సీరియల్ నవలలూ, సినిమా సమాచారాలు ముఖ్యంగా ఉంటాయి. నీకు తెలియబరచిన మాసపత్రికలలో పిల్లలకు అసక్తికరమైన కథలు, విజ్ఞానదాయకమైన విషయాలు ఉంటాయి. వీటివల్ల మీకు భాష, జ్ఞానం రెండూ అభివృద్ధి చెందుతాయి. వీటిలో మీకు కావలసినవి తెప్పించుకోవచ్చు.

ఇటువంటి విషయాల్లో ఏమైనా సహాయం సలహాలు కావాలంటే జాబురాయి. వెంటనే జవాబు రాస్తాను.

నీవు శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులతో 10వ తరగతి పాసవుతావని ఆశిస్తున్నాను.

ఇట్లు
ఆశీస్సులతో
యం. వెంకటరమణరావు.

అడ్రసు :
శ్రీ ప్రకాశ్ చంద్
10వ తరగతి
ప్రభుత్వ ఉన్నత పాఠశాల
రోహతక్, రోహతక్ జిల్లా
హరియాణా

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. నాకు తెలుగు బాగా అభివృద్ధి చేసుకోవాలని వుంది.
2. సరళకు మంచి కథలు చదవాలని వుంది.
3. రాముడికి ఒక మంచి పాట పాడాలని వుంది.
4. నాకు ఇప్పుడు సినిమా చూడాలని వుంది.

5. నాకు అన్నం తినాలని వుంది.

II అభ్యాసం చేయండి : ౩

1. ఏదైనా భాష నేర్చుకోవాలంటే పత్రికలు ముఖ్యంగా చదవాలి.
2. డబ్బు కావాలంటే బాగా కష్టపడాలి.
3. మన దేశం అభివృద్ధి పొందాలంటే ప్రజలందరూ కలసి పని చేయాలి.
4. పరీక్ష పాసు కావాలంటే బాగా చదవాలి.

II ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది వాక్యాలను మార్చి రాయండి.

ఉదా : పత్రికలు తెప్పించుకోవాలి.

జవాబు : పత్రికలు తెప్పించుకోవాలను కొంటున్నాను.

1. నేను మీ ఊరికి రావాలి.
2. రాముడు మద్రాసుకు పోవాలి.
3. ఆమె గడ్డలు కొనాలి.
4. నువ్వు పాలు తాగాలి.
5. వాళ్లు మందులు కొనాలి.

IV ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది ఖాళీలను పూర్తి చేయండి :

ఉదా : పత్రికలలో రోజూ —— సమాచారాలు ఉంటాయి. (జరుగు)

జవాబు : పత్రికలలో రోజూ జరిగే సమాచారాలు ఉంటాయి.

1. మాష్టరుగారు రోజూ —— పాఠం బాగుంటుంది. (చెప్పు)
2. రోజూ ఊరంతా —— విద్యార్థులు పరీక్షల్లో పాసుకారు. (తిరుగు)
3. ఇప్పుడు —— రైలు రేపు పది గంటలకు వస్తుంది. (వచ్చు)
4. రాముడు —— పాటలు పిల్లలు బాగా వింటారు. (పాడు)

V కింది వానిని సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ప్రచురించు	విజ్ఞానదాయకమైన
పదజాలం	నిత్యజీవనం
అసలు విషయం	ఆలాంటి

VI కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. భాష బాగా నేర్చుకోవాలంటే ఏం చేయాలి?
2. పత్రికలలో భాష ఎలా ఉంటుంది?
3. విద్యార్థులు పత్రికలు ఎలా తెప్పించుకోవచ్చు?
4. మాన పత్రికలలో ఏం ఏం ఉంటాయి?

VII కింద ఇచ్చిన సూచనలను ఆధారంగా మీ మిత్రునికి ఒక జాబు రాయండి :

పాఠశాల స్వాతంత్ర్యోత్సవం — పాఠశాలను అలంకరించు — జిల్లా కలెక్టరు గారు వచ్చారు — జెండావందనం — దేశం కోసం పిల్లలు బాగా జ్ఞానం సంపాదించాలి — నేటి పిల్లలు రేపటి పౌరులు — అని ఆయన చెప్పారు — ప్రధానోపాధ్యాయుడు పాఠశాలను గురించి చెప్పారు — పిల్లలకు మిఠాయీలు — సాయంత్రం నాటకాలు — పాటలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు.

VIII లేఖలు రాసేటప్పుడు మీరు చేయవలసిన సంబోధనలు, ముగింపులూ కింద ఇవ్వబడ్డాయి. వానిని గమనించండి.

1. స్నేహితునికి

సంబోధన : ప్రియమైన ......(పేరు)కు

ముగింపు :

ఇట్లు
నీ ప్రియమైన స్నేహితుడు/స్నేహితురాలు
(సంతకం)

2. <u>వయస్సులో పెద్దలకు : సంబంధంగలవారు :</u>

సంబోధన : మహారాజ రాజశ్రీ......

(సంబంధం)కు
నమస్కారాలు

ముగింపు :

ఇట్లు
తమ......(సంబంధం)
(సంతకం)

3. <u>వయస్సులో చిన్నవారికి :</u>

సంబోధన : శ్రీరస్తు చిరంజీవి......(పేరు)
ఆశీస్సులు

ముగింపు :

ఇట్లు
ప్రేమతో
(సంతకం)

4. <u>స్త్రీలకు పెద్దవారికి :</u>

సంబోధన : లక్ష్మీసమానురాలైన శ్రీమతి......(పేరు)

గారికి

నమస్కారాలు

ముగింపు :

ఇట్లు

తమ విధేయుడు/విధేయరాలు

(సంతకం)

5. <u>పై అధికారులకు :</u>

సంబోధన : మహారాజరాజశ్రీ చిత్తూరు జిల్లా కలెక్టరువారికి

విన్నపములు

అయ్యా —

ముగింపు :

ఇట్లు

తమ విధేయుడు/విధేయురాలు/

విధేయులు

6. మంత్రులకు :

సంబోధన : మాన్యవరులైన వ్యవసాయ శాఖామాత్యులుగారికి

విన్నపములు

అయ్యా —

ముగింపు :

ఇట్లు

తమ విధేయుడు/విధేయురాలు/

విధేయులు

XI మాతృభాషలోకి అనువాదం చేయండి :

చదివే అలవాటు ఉంటే ఒంటరితనం బాధించదు. ఇది ఖర్చును ఆశించదు. మానసికంగా పెరగడానికి సహాయపడుతుంది. మనకు తెలియకుండానే ఆలోచించటం నేర్చుకుంటాం. మంచి ఏది చెడ్డ ఏది తెలుసుకోగలుగుతాం, రోజుకు కొన్ని పేజీలు చదవాలి. అవి వార్తాపత్రికలైనా, నవలలైనా, మరి ఏ పుస్తకాలైనా సరే. మంచి పుస్తకాలు చదివే అలవాటు మనల్ని మనం అర్థం చేసుకోవటానికే కాకుండా ఇతరులను అర్థం చేసుకోవటానికి సహాయపడుతుంది.

8. దేశభక్తి

అర్యోక్తి	మైమరచు	వెల్తి	బిడ్డ
తెగించు	భంగకరము	సాకు	పరాయి
ఉపకరించు	అంతర్లీనం	కాపాడు	చెదిరిపోవు
నైజము	కుంటుపడు	ప్రపత్తి	పుట
గెలుపు	పూనుకొను	దురాక్రమణ	ఓటమి
ఇమిడిఉండు	వైఖరి	అనుసరించు	అధిగమించు
పొరుగు	రూపమాయు	వెల్లివిరియు	పొరపడు

"జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ." కన్నతల్లి, మాతృభూమి స్వర్గము కంటె గొప్పవని అర్యోక్తి. మాతలకు మాత దేశమాత. కన్నతల్లి తన బిడ్డలను సాకుతుంది. పెంచుతుంది. పోషిస్తుంది. దేశమాత తన సిరిసంపదలను పంచిపెడుతుంది. తల్లికి బిడ్డలందరూ సమానమైనట్లే జన్మభూమిపై జన్మించిన వారందరూ సమానమే. అందరూ సోదరులే. తల్లిపైన బిడ్డలకూ, దేశముపైన ప్రజలకు ప్రేమ, భక్తి తెలియకుండానే అంతర్లీనంగా అందరిలో ఉంటాయి. అది సహజ సిద్ధము. మానవ నైజము.

ఎన్నో రక్తపాతాలు, ఎంతో రాజ్య విస్తరణకాంక్ష, ఎన్నో దురాక్రమణలు మనకు చరిత్ర పుటలలో కనబడుతాయి. ఒక్క మాటలో ఇవన్నియు సంకుచిత వైఖరి

వల్లా, మూఢ విశ్వాసాలవల్లా, స్వార్థమువల్లా సంభవించినవనే చెప్పాలి. పొరుగు వారు ధనవంతులు, బలవంతులు అయిపోతున్నారనే భయము వలన కూడా ఇవి సంభవించటం జరుగుతుంది. ఏ దేశవాసులకు ఆ దేశముపైన భక్తి గౌరవము ఉన్ననే కదా! మాతృదేశ రక్షణకు ప్రాణములకు తెగించి పోరాడేది. మైమరచి పశుబలముతో అణ్వస్త్రములతో యుద్ధములు చేయుటా? దేశభక్తికి అర్థము. భక్తికి అర్థము జన వినాశమూ, రక్తపాతము కాదుగదా!

పరాయి వారైతే యుద్ధము. ఒకే దేశ వాసులమధ్యనైతే కలహము. అవమానము సహించకూడదు. జాతిగౌరవము కాపాడవలెను. నిజమే. భక్తి మూఢభక్తిగ మారి, అభిమానము దురభిమానముగ మారి కయ్యమునకు కాలుదువ్వితే, మనుగడ కొరకు, ఆత్మరక్షణ కొరకు యుద్ధము చేయటం తప్పని సరి అవుతుంది. మహాభారత కాలమునుండి నేటివరకు ఉభయులలో ఏ ఒకరి మూలమున తప్పు ఉన్నా ఉభయులూ నష్టపోవలసిందన్న సత్యము అందరూ ఎరిగినదే.

రాజ్య విస్తరణకాంక్ష, అధికారదాహము, అంధ విశ్వాసములు, మూఢనమ్మకములే ఈ అనర్థములకు కారణములు. భక్తి భావమూ కళ్యాణప్రదమైనదేగాని వినాశకరమైనది కారాదు. ఇరుపక్షములలోనూ సంకుచిత వైఖరి నశించి సహన భావము నెలకొంటేనే దేశభక్తి మూలమున సాధించగలిగిన నిర్మాణాత్మక కృషి ఫలించేది. ఏ ఒక్కరిలో లోప మున్నా ఉభయులూ నష్ట పోవలసిందే. ఫలోన్ముఖమైన కృషి యావత్తూ కుంటుపడుతుంది. కాన నాయకులు, ప్రభుత్వాధినేతలు తమతమ ప్రజలదేశభక్తి మధ్య గెలుపు ఓటములకు పోటీలు మాని అశ్రద్ధ, భక్తులను మానవాభ్యుదయమువైపు మళ్లించిన మంచిది. దేశమంటే మట్టి కాదు. దేశమంటే మనుషులని గుర్తించుకొని ముందుకు సాగటం అని చెప్పిన గురజాడను అనుసరించాలి.

ఆధునిక కాలములో మానవతకే ఎల్లలు కానీ, మానవులకు ఎల్లలు లేవు. కాలమును దూరమును కూడా అధిగమిస్తున్నారు. ఏ దేశపు పౌరుడైననూ ప్రపంచము నలు

మూలలు కొద్ది గంటలలో తిరిగి రాగలుగుతున్నాడు. జాతీయత అంతర్జాతీయతగ పరిణమిస్తున్నది. ప్రతి పౌరుడు ప్రపంచ విషయములయెడ చూపు శ్రద్ధాసక్తులే అందుకు నిదర్శనలు. జాత్యహంకారము రూపుమాసి మానవాళి అంతయు ఒకటేనను భావము వెల్లివిరుస్తున్నది. ఇట్టి తరుణంలో దేశభక్తికి మానవతా ధర్మమే మూలమై నిలువవలెను.

మత మౌఢ్యము దేశభక్తిగాదు. గాంధీజీకి సత్యాహింసలే మత సిద్ధాంతములు. కరుణ, మానవత ఆయన మత విశ్వాసములు. సత్యము, అహింస, కరుణ, మానవతలనే ప్రతిపౌరుడు తన మతముగ చేసుకొనవలెను. అపుడే ఆధునిక యుగములో శాంతియుత సహజీవనము సాధ్యపడును. భక్తి ఫలించును.

"దేశము నాకేమి చేసిన దనుకొనుటకంటే దేశమునకు నేనేమి చేశానని ప్రశ్నించుకొనటం ప్రతిపౌరుని విధి" అన్న కెనడీ మాటలలో గల అంతరార్థము నెరిగి దేశము పట్ల భక్తి ప్రపత్తులను గలిగి యుండుట ప్రతియొకరి పరమ ధర్మము.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. ఏ దేశపు పౌరుడైనా ప్రపంచం నలుమూలలు కొద్ది గంటలలో తిరిగి రాగలుగుతున్నాడు.
2. ప్రస్తుతం నేను రోజూ నాలుగు గంటలు చదవగలుగుతున్నాను.

3. రాముడికి యాక్సిడెంటులో మాటలు పోయాయి. ఇప్పుడిప్పుడే మాట్లాడ గలుగు తున్నాడు.

4. మా బాబు ఇప్పుడిప్పుడే నడవగలుగు తున్నాడు.

II మౌఖిక అభ్యాసం చేయండి.

1. దేశము నాకేమి చేసిన దనుకొనుట కంటే దేశానికి నేనేమి చేశానని ప్రశ్నించుకొనటం ప్రతిపౌరుని విధి.

2. నేను నాలుగు పాఠాలు చదివానను కొనుట కంటె అందులో ఎన్ని పాఠాలు బాగా అర్థమయ్యాయి అని చూచుకోవటం ముఖ్యం.

3. మాష్టర్లు పాఠాలు సరిగా చెప్పటం లేదనడం కంటె వాళ్లు చెప్పింది నేను ఎంత మాత్రం చేశానని ప్రశ్నించుకోవటం విద్యార్థుల మొదటి కర్తవ్యం.

4. నాకు అంతా తెలుసుననుకోవటం కంటె నేను నేర్చుకోవలసింది చాలా వుందను కొంటేనే మనిషి అభివృద్ధి పొందుతాడు.

III ఉదాహరణలో వాక్యాలను గమనించండి. వానిలో అర్థభేదం లేదు. రూప భేదం కొద్దిగా ఉంది. అలాగే కింద ఇచ్చిన వాక్యాలను మార్చండి.

ఉదా : జాతి గౌరవం కాపాడవలెను.

జ : జాతి గౌరవం కాపాడాలి.

1. మనకు ప్రాంతీయాభిమాన ముండవలెను. కాని దురభిమానముండ కూడదు.

2. దేశభక్తి సంఘీ భావమును పెంపొందించునదిగా ఉండవలెను.

3. దేశ కళ్యాణమునకు అందరూ పూనుకొనవలెను.

4. ఆర్థిక సాంఘిక, వైజ్ఞానిక, విద్యారంగములలో ప్రగతిని సాధించవలెను.
5. దేశభక్తికి మానవతా ధర్మమే మూలమై నిలువవలెను.

IV ఉదాహరణ చూడండి ఆ విధంగా కింది వానిని కలపండి.

ఉదా : 1. తల్లికి బిడ్డలందరూ సమానం

2. జన్మభూమికి జన్మభూమిపై జన్మించిన వారందరూ సమానం.

జత : తల్లికి బిడ్డలందరూ సమానమైనట్లే జన్మభూమికి జన్మభూమిపై జన్మించిన వారందరూ సమానమే.

అ) 1. కంటిని రెప్ప రక్షిస్తుంది.
2. దేశాన్ని సైనికులు రక్షిస్తారు.

ఆ) 1. మనం రాత్రులందు నిద్రపోతాము.
2. చెట్లు కూడా రాత్రులందు నిద్రపోతాయి.

ఇ) 1. రోగాలన్ని పోగొట్టటానికి చేదు మందులు ఇవ్వాలి.
2. పిల్లలను బాగు చెయ్యటానికి కఠినంగా ప్రవర్తించాలి.

V కింది వానిని జతపరచండి :

A	B
పరాయివారితోనైతే	ఇద్దరూ నష్టపోవల్సిందే
ఏ ఒకరిలో లోపమున్నా	కలహము
దేశవాసుల మధ్యనైతే	యుద్ధము
మూఢనమ్మకాలు	అందరూ పెద్దలే
దేవుడి పెళ్లికి	దేశభక్తి కాదు
మత మౌఢ్యము	అనర్థదాయకము

VI కింది A వరుసలో శబ్దాలకు B వరుసలో అర్థాలు ఇవ్వబడ్డాయి. కాని శబ్దానికెదురుగా అర్థం లేదు. సరైన అర్థాన్ని గుర్తించి జతపరచండి :

A	B
అరోక్తి	కలుగు
నైజము	ప్రజానష్టము
సంభవించు	తెలుసుకొను
జనవినాశము	రెండువైపులవారు
ఎరుగు	మనుషుల ఉన్నతి
ఉభయులు	మనుషుల సమూహం
మానవాభ్యుదయాలు	పెద్దలమాట
మానవాళి	

VII కింది జాతీయాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి :

1. కయ్యానికి కాలుదువ్వు 2. వెఱ్ఱి తలలువేయు

3. వెల్లి విరియు 4. మూలమై నిలుచు

5. ముందుకు సాగు

VIII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. చరిత్రలో యుద్ధాలు ఎందుకు జరుగుతాయి ?

2. గురజాడ అప్పారావుగారు ఏమని చెప్పారు ?

3. ఆధునిక యుగంలో శాంతియుత సహజీవనం ఎప్పుడు సాధ్యపడుతుంది ?

4. కెనడీ ఏమని అన్నారు ?

XI తెలుగులోకి అనువాదం చెయ్యండి :

1957 में पहली बार रूस द्वारा प्रयुक्त स्पुतनिक से अन्तरिक्ष यात्रा का आरंभ हुआ । 1961 में रूस निवासी गगारिन की अन्तरिक्ष यात्रा उसका दूसरा चरण है । इसके बाद 1969 के जुलाई महीने में अमेरिका ने अपोलो 11 और अपोलो 12 नामक अंतरिक्ष यानों का प्रयोग किया । अपोलो 11 में आर्मनीलस्ट्रांग, एड्विन आल्ट्रिन गये थे । ये चन्द्रमा पर पैर रखनेवाले पहले व्यक्ति हैं । अपोलो 12 में जो लोग चन्द्रलोक गये थे वे वहाँ से शिलाएँ और मिट्टी भूमि पर ले आये ।

ग्रहान्तर यान बहुत खर्च और प्रयास से बनाया जा सकता है । इनसे विश्व के बहुत से रहस्य खुल सकते हैं । विश्व रहस्यों की खोज़ में इस खर्च को डाला नहीं जा सकता ।

अन्तरिक्ष यात्रा	= రోదసీయాత్ర	मिट्टी	= మన్ను
प्रयुक्त	= ప్రయోగించిన	खर्च	= వ్యయం
प्रयोग करना	= ప్రయోగించు	खोज	= పరిశోధన

टालना = తప్పించు



అందాక గల ఈయనంత భూతలిని
మన భూమి వంటి చల్లని తల్లి లేదు

పాడరా నీ తెల్గు బాల గీతములు
పాడరా నీ వీర భావ భారతము

అవమాన మేలరా! అనుమాన మేల
భారతీయుడనంచు భక్తితో పాడ

పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గర్వంబు.

—రాయప్రోలు సుబ్బారావు.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. నీవు ఎక్కడికి వెళ్లినా నీ మాతృ భూమిని పొగుడు.
2. నేను మంచి మాటలు చెప్పినా రాముడు విన లేదు.
3. మనం ఎప్పుడు ఎవరికి ఏమి ఇచ్చినా మంచివే ఇవ్వాలి.
4. మా నాన్నగారు ఎప్పుడు తెచ్చినా మంచిపళ్లు తెస్తారు.
5. ఎవరు ఎన్ని మాటలు మాట్లాడినా మనం మన పని చక్కగా చేయాలి.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో నువ్వు భారతదేశంలో పుట్టావు.
2. నువ్వు చదువుతున్నది పుస్తకమో వార్తా పత్రికో నాకు తెలియదు.
3. కుక్కలో పిల్లులో మా ఇంట్లో పాలు తాగాయి.

4. నేను ఈ రోజో రేపో మద్రాసు వెళ్తాను.

5. సురేశో సుకుమారో నిన్న మా ఇంటికి వచ్చాడు.

III కింది ఉదాహరణ ఆధారంగా కింది వాక్యాలను మార్చండి:

ఉదా: రాముడు ఇంట్లో ఉన్నాడు.

జవాబు: రాముడు ఇంట్లో ఉన్నాడేమో!

1. పుట్టలో పాము ఉంది.

2. పిల్లవాడు ఏడుస్తున్నాడు. వాళ్ళమ్మ కొట్టింది.

3. రమ అన్నం తినింది.

4. డబ్బాలో తేలు ఉంది.

IV కింద A భాగంలోని శబ్దాలకు B భాగంలో అర్థాలు ఉన్నాయి. కానీ వరుసగా లేవు. వానిని జతపరచండి:

A భాగం	B భాగం
కాలిడు	కాంతి
కనకం	పతాకాలు
వెలుతురు	పాటలు
జండాలు	బంగారు

చల్లనితల్లి	మంచిఅమ్మ
భూ తలిని	భూమిమీద
గీతాలు	వెళ్లు
దాక	వరకు
అనుమానము	సందేహము
	పుట్టు

V కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.

చల్లని తల్లి అవమానము
నిండుగర్వము అనుమానము
జండాలు

VI కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. భారతమాతను మనం ఎక్కడెక్కడ పొగడాలి?

2. కవి నీవు భారతదేశంలో పుట్టడానికి ఏ ఏ కారణాలు చెప్పాడు?

3. ఏమి పాడడానికి కవి అవమానం, అనుమానం అక్కర లేదని చెప్పాడు?

VII ఈ గేయంలో కవి చెప్పిన భావాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

VIII కింది పద్యాల భావాన్ని మీ సొంత మాటల్లో తెలుగులోనూ, మాతృ భాషలోనూ రాయండి :

(1) ఎల్లప్పుడూ ప్రకాశించాలి
ఎల్లచోట్లా ప్రకాశించాలి
చిట్ట చివరిదాకా ప్రకాశించాలి
ఇదే నామతం, మంత్రం
సూర్యుడిదీ ఇదే!
—శ్రీ శ్రీ

(2) మంచి చెడ్డలు మనుజు లందున
ఎంచి చూడగ రెండె కులములు
మంచి యన్నది మాలయైతే
మాలనే అగుదున్
—గురజాడ

10. వార్తలు – ఆంధ్రప్రభ

పరిమితి	ఋజువు	తోడ్పడు
మండలి	మనుగడ	నెరవేరు
అత్యయిక పరిస్థితి	ఒప్పందం	వెలుపలి
రాజ్యాంగం	క్రీడలు	చెదురు మదురు
అధిరోహించు	దోహదంగావించు	ప్రకటించు
భూకక్ష్య	బహుమతి	పక్షం
కనీసావసరాలు	వినియోగించు	

"ఆర్య భట్ట"తో కొత్త ప్రయోగాలు జరిపే ప్రయత్నం

బెంగళూరు జూలై 17:

తొలి భారతీయ వైజ్ఞానిక ఉపగ్రహం 'ఆర్య భట్ట' నేటితో భూకక్ష్యలో మూడు మాసాలు పూర్తి చేసింది.

'ఉపగ్రహంతో కొన్ని కొత్త ప్రయోగాలు జరిపేందుకు మేము ప్రయత్నిస్తున్నాము' అని భారత వైజ్ఞానిక ఉపగ్రహ ప్రయోగ పథకం డైరక్టర్ ప్రొఫెసర్ యు. ఆర్. రావు నేడు ఇక్కడ చెప్పారు.

జీవరాసులు ఉన్న పక్షంలో కుజగ్రహానికి సంయుక్త యాత్ర

మాస్కో, జూలై 18:

అంగారక గ్రహంలో కనీసం అతి ప్రాథమిక దశలోనైనా జీవ రాసులు వున్నట్లు ఋజువైతే అమెరికా, సోవియట్ యూనియన్‌లు సంయుక్తంగా అంగారక గ్రహానికి మానవ యాత్రను నిర్వహించ వచ్చునని సోవియట్ రోదసీ యాత్రికుడు ఘెర్మన్ టిటోవ్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. "ఇంతవరకు మనుష్యులు

లేకుండా పంపిన రోదసీ నౌకలు అంద జేసిన సమాచారాన్ని బట్టి అంగారక (కుజ) గ్రహంలో జీవరాసుల మనుగడకు పలసిన అనుకూల పరిస్థితులు లేవని తెలుస్తున్నది. ఇక ముందు అందే సమాచారం వల్ల అక్కడ జీవులు ప్రాథమిక దశలోనైనా వున్నట్లు తెలిస్తే మానవ చోదిత రోదసీ నౌకలను పంపవచ్చును." అని అయన చెప్పారు.

ఈ ఏడాది 596 గ్రామాల విద్యుదీకరణకు నిర్ణయం

హైదరాబాదు, జూలై 19 : ఈ సంవత్సరం 596 గ్రామాలకు, దాదాపు 10 వేల వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారవర్గాల వారు తెలియజేశారు.

5 కోట్లరూపాయల ఖర్చుతో 5 వేల గ్రామాల విద్యుదీకరణ, 1.50 లక్షల పంపు సెట్లకు విద్యుత్సరఫరా ఐదవ ప్రణాళిక లక్ష్యంగా వున్నది. కనీసావసర కార్యక్రమం క్రింద 24 గిరిజన బ్లాకుల లోని గ్రామాల విద్యుదీకరణకూడా ఆ లక్ష్యంలో ఒక భాగంగా వున్నది.

ప్రణాళిక తొలి సంవత్సరం 1973 లో 204 గ్రామాలు విద్యుదీకరణగావించ బడినవి. 13740 కి పైగా పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడమైనది.

కేరళ శాసన సభ గడువు ఆరునెలలు పొడిగింపు: కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూ ఢిల్లీ, జూలై 20 : 1975 అక్టోబరు పైన కేరళ శాసన సభ కాలపరిమితిని ఆరు మాసాలకు పెంచ డానికి పార్లమెంటు వర్షాకాలపు సమావేశంలో ఒక శాసనం తేవడానికి ఈ రోజున కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది.

రాజ్యాంగంలోని 172 వ సూత్రంలో పొందుపరచిన శాసన సభ అయిదేళ్ల గడువు అక్టోబర్‌లో ముగుస్తుంది. కొత్త శాసన సభ అక్టోబర్‌లో పని చేయడానికి వీలుగా సెప్టెంబర్‌తో ఎన్నికలు జరుగ వలసింది. అత్యయిక పరిస్థితి దృష్ట్యా ఈ కాల పరిమితిని రాజ్యాంగం 172వ సూత్ర అనుబంధ నిబంధన ప్రకారం ఒకే సారి ఏడాది వరకూ పెంచ వచ్చు. ఆ నిబంధన

ప్రకారం శాసనం తేతల పెట్టారు.

ప్రస్తుతం కేరళలో కమ్యూనిష్టు నాయకుడు శ్రీ అచ్యుత మీనన్ నాయక త్వాన మిశ్రమ మంత్రివర్గం పని చేస్తున్న విషయం విదితమే.

భారత–మెక్సికో సాంస్కృతిక ఒప్పందం

న్యూ ఢిల్లీ, జూలై 21 :

భారత–మెక్సికోలు నేడు ఇక్కడ ఒక సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు చేసుకున్నవి.

ఉభయ దేశాల మధ్య కొన్నేళ్లుగా నెలకొని వున్న సౌహార్ద్ర మైత్రి సంబంధాలకు ఈ ఒప్పందం "ప్రతిబింబం" అని ఉభయ దేశాలు హర్షించాయి.

సంస్కృతి, కళ, విద్య, శాస్త్ర విజ్ఞానం, సమాచార సాధనాలు, క్రీడలు వంటి రంగాలలో సహకారం అభివృద్ధికి ఈ ఒప్పందం దోహదం గావిస్తున్నది.

వాతావరణం

మద్రాసు, జూలై 22 :

రాయలసీమలో ఒక మోస్తరుగానూ, విజయవాడ విమానాశ్రయం, కడప, నిజామాబాద్‌లలో 4 సెంటీమీటర్లు, విశాఖ విమానాశ్రయం, అనంతపురం, ఆరోగ్యవరం, హనుమకొండ, మహబూబ్‌నగరులలో 2 సెంటీమీటర్లు వర్షంపడినదని మద్రాసు ప్రాంతీయ వాతావరణ పరిశోధనా కార్యాలయం నేడు ప్రకటించింది. వచ్చే 24 గంటలలో ఆంధ్ర ప్రదేశ్ ఉత్తర కోస్తా వెలుపలి ప్రాంతాల్లో చెదురు మదురుగా వర్షాలు పడవచ్చు.

ఎవరెస్టు ఎక్కిన తొలి గడియారం

ఢిల్లీ, జూలై 22 :

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మొట్టమొదటి చేతి గడియారం లండన్‌లో కొత్తగా నెలకొల్పిన మ్యూజియంలో ప్రదర్శనకు వుంచబడింది. ఎవరెస్టు శిఖరాన్ని ప్రప్రథమంగా అధిరోహించినప్పుడు ఎడ్మండ్ హిల్లరీ ఆ గడియారాన్ని చేతికి పెట్టుకున్నాడు. ప్రపంచంలో మరియే మ్యూజియంలో లేనంతటి అపురూపమైన గడియారాలు లండన్‌లోని గడియారాల మ్యూజియంలో వున్నాయి. గోడ గడియారాలు మొదలుకొని చేతి గడియారాల వరకు అనేక రకాల గడియారాలు సుమారు 700 ఆ మ్యూజియంలో ఉన్నాయి. వాటిలో పురాతనమైనవి, అత్యధునాతనమైనవి కూడా ఉన్నాయి. స్కాట్లండ్ రాణి మేరికి చెందిన ఒక విచిత్రమైన రజత కపాలం గడియారం కూడా ఆ మ్యూజియంలో ఉన్నది.

క్రీడాలోకం

ప్రీ ఒలంపిక్ హాకీ గ్రూపు పోటీలో పాక్ ఓటమి

మాంట్రీల్, జూలై 23 :

8 రాజ్యాల ప్రీ ఒలంపిక్ హాకీ టోర్నమెంటులో నిన్న ఇక్కడ ఒలంపిక్ విజేత అయిన పశ్చిమజర్మని 3–2 గోలులతో, ప్రపంచ కప్ రజత పతక విజేత పాకిస్తాన్‌ను ఓడించి దిగ్భ్రమ కలిగించింది. ప్రపంచకప్ పోటీల సెమిఫైనల్సులో తమను 5–1, గోలులతో ఓడించిన పాకిస్తాన్‌పై పశ్చిమ జర్మనీ ఈ గెలుపుతో ప్రతీకారం గావించింది.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. 172 వ సూత్రం ప్రకారం ప్రభుత్వంవారు శాసనం తే తలపెట్టారు.
2. ప్రభుత్వం అందరికీ జీతాలు పెంచ తల పెట్టింది.
3. దుర్మార్గుడు అందరికీ కీడు చేయ తల పెడతాడు.
4. నే నొక మంచి పని తలపెట్టాను.
5. వైజ్ఞానికులు కొత్త ప్రయోగాలు తలపెట్టారు.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. ప్రపంచంలో ఏ మ్యూజియంలో లేనంతటి అపురూప మైన గడియారాలు లండన్ మ్యూజియంలో ఉన్నాయి.
2. ఎవరూ చేయలేనంతటి పని నేను చేశాను.
3. నీ అంతటి గొప్పవాడు ప్రపంచంలో లేడని రాముడు కృష్ణుడితో అన్నాడు.
4. హిమాలయాలంతటి ఎత్తైన పర్వతాలు ప్రపంచంలో లేవు.

III కింది వానిని కలపండి :

(A) 1. కేరళ శాసన సభగడువు పెంచడానికి నిర్ణయం తీసుకొన్న తారీఖు 23–7–75 [ ]

2. భారత–మెక్సికో సాంస్కృతిక ఒప్పందం జరిగిన తేదీ 22–7–75 [ ]

3. హాకీలో పశ్చిమ జర్మనీ పాకిస్థానుపై విజయం సాధించిన రోజు 18–7–75 [ ]

4. ఆర్యభట్ట భూకక్ష్యలో మూడు మాసాలుపూర్తి చేసిన దినం 20–7–75 [ ]

B 1. షెర్మన్ టిటోవ్ ఎవరెస్టు విజేత [ ]

2. ఎడ్మండ్ హిల్లరీ భారత వైజ్ఞానిక ఉపగ్రహ ప్రయోగ పథకం డైరెక్టరు [ ]

3. ప్రొఫెసర్ యు. ఆర్. రావు కేరళ ముఖ్యమంత్రి [ ]

4. అచ్యుత మీనన్ రోదసీ యాత్రికుడు [ ]

విజ్ఞానవేత్త [ ]

IV మాదరిలో చూపినట్లు క్రియను మార్చి ఖాళీలను పూర్తి చేయండి :

మాదరి : ఉపగ్రహంలో కొత్త ప్రయోగాలు —— మేము ప్రయత్నిస్తున్నాము (జరుపు)

జవాబు : ఉపగ్రహంలో కొత్త ప్రయోగాలు జరిపేందుకు మేము ప్రయత్నిస్తున్నాము.

1. నాకు —— అన్నం కావాలి (తిను)

2. కథల పుస్తకాలు —— కొన్నాను (చదువు)

3. బజారుకు కూరగాయలు —— వస్తాయి. (అమ్మ)

4. ఈ పని —— ఇది సమయం కాదు. (చేయు)

5. మంచి పాఠాలు —— ప్రయత్నిస్తున్నాను. (చెప్పు)

V ఉదాహరణం గమనించండి. దాని ఆధారంగా కింది వాక్యాలను మార్చండి.

ఉదా : కుజ గ్రహంలో ప్రాణులువుంటే మానవ చోదిత రోదసీ నౌకలను —— (పంపు)

జవాబు : కుజగ్రహంలో ప్రాణులు వుంటే మానవ చోదిత రోదసీ నౌకలను పంపవచ్చు.

1. బాగా వర్షాలు పడితే పంటలు బాగా —— (పండు)

2. మాష్టర్లు బాగా పాఠాలు చెబితే విద్యార్థులు అందరూ —— (పాసుకా)

3. నా మాటలు వింటే నీవు —— (బాగు పడు)

4. హర్యానా విద్యార్థులు తెలుగు బాగా చదివితే మంచి తెలుగు పుస్తకాలు —— (చదువు)

VI కింద A గ్రూపులో శబ్దాలకు B గ్రూపులో అర్థాలు ఇవ్వబడ్డాయి. కానీ క్రమంలో లేవు. జతపరచండి.

A గ్రూపు	B గ్రూపు
తొలి	వస్తుప్రదర్శన శాల
మ్యూజియం	పాత
పురాతన	సంవత్సరం
ఏడాది	మొదటి
నేడు	ప్రాణాలు
జీవులు	నెల
అధిరోహించు	ఇవ్వాళ
	ఎక్కు

VII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి:

1. తొలి భారతీయ వైజ్ఞానిక ఉపగ్రహం పేరేమిటి?
2. లండన్ మ్యూజియంలో ఏం ఏం ఉన్నాయి?
3. కేంద్ర మంత్రి మండలి ఏమని నిర్ణయించింది?
4. సోవియట్ రోదసీ యాత్రికుడి పేరేమిటి? ఆయన ఏం చెప్పారు?
5. మాంట్రీల్ నుండి అందిన సమాచార మేమి?

VIII మీ బడిలో జరిగిన ఏవైనా రెండు వార్తలను వార్తా పత్రికలు తెలిపే విధంగా రాయండి.

XI తెలుగులోకి అనువాదం చెయ్యండి :

एक दिन हम चार मित्र मिलकर विनोद यात्रा (पिकनिक) के लिए निकले। मैसूर से लगभग 10 मील दूर पर कावेरी नदी है जिसपर एक बाँध बाँधा गया है। उसके आगे एक बहुत सुन्दर बाग है। रात में उस बाग में रंग बिरंगे बल्ब जलाये जाते हैं। वे देखने में बहुत सुन्दर और आनन्ददायक होते हैं। हम सब वहाँ गये। दीपमालाओं की काँति और उस प्रकाश में बहनेवाले पानी की कल-कल ध्वनियाँ आँखों और कानों को बेहद सुख दे रही थीं। हमने वहाँ एक अपूर्व अनुभूति प्राप्त की।

विनोद यात्रा	=	వినోదయాత్ర
बाग	=	పూల తోట
रंग बिरंगे	=	రంగురంగుల
कल-कल ध्वनियाँ	=	గలగలధ్వనులు
बेहद	=	అంతులేని

11. ఖడ్గ తిక్కన

మండలం	పుల్లరి	ఎక్కులు	హేళన
సామంతరాజు	సంప్రదించు	విశ్వసించు	దొడ్డి
ఆరితేరిన	పచ్చిక	చితికిపోవు	వెన్ను
పర్యాయం	తోలుకొనివెళ్లు	సమఉజ్జీ	ధాటి
గ్రాసం	సమాలోచన	ముమ్మరంగా	నేలకొరుగు
బీడు	తిరస్కరించు	నులక	కోల్పోవు
గత్యంతరం	పొద్దుగూకు	మంచం	ఒడి
ఎండిపోవు	మనుగడ	బిందె	ఆపద
గూఢచారి	తట్టుకొను	అదుకొను	మిష
చాలించు			

ఆంధ్రదేశంలోని పెద్ద పట్టణాలలో నెల్లూరు ఒకటి. దానికి సింహపురి అనికూడా మరో పేరు ఉంది. అది పదమూడవ శతాబ్దం. ఆరోజుల్లో నెల్లూరు మండలాన్ని మనుమ సిద్ధి అను సామంతరాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతని సేనాని రణతిక్కన. అతను బ్రాహ్మణుడు. అయినను ద్రోణాచార్యుని వలె రణవిద్యలో ఆరితేరినవాడు. చిన్న తనంలోనే విద్యల నన్నింటిని నేర్చుకొన్నాడు. అతని పరాక్రమాన్ని, యుద్ధకౌశలాన్ని మెచ్చి మనుమ సిద్ధిరాజు "ఖడ్గతిక్కన" అనే బిరుదు ఇచ్చాడు. అప్పటినుండి ఆంధ్ర దేశ చరిత్రయందు రణ తిక్కన ఖడ్గతిక్కనగా ప్రసిద్ధికెక్కాడు.

నెల్లూరు మండలానికి సమీపంలో కనిగిరి మండలంవుంది. కాటమరాజు ఆ మండలానికి అధిపతిగావుండేవాడు. ఒక పర్యాయం కాటమరాజు రాజ్యానికి చెందిన కనిగిరి సీమలో కరువు వచ్చింది, వర్షాలు కురవలేదు, పంటలు పండలేదు. పశువులకు గ్రాసం లేకుండా పోయింది. బీళ్లన్నీ ఎండి పోయాయి. గత్యంతరం లేక కాటమరాజు మనుమసిద్ధి వద్దకు దూతను పంపించాడు. ఆపద సమయంలో ఆదుకోమని ప్రార్థనా పత్రం పంపించాడు. ముఖ్యంగా పశువుల్ని నెల్లూరు మండలానికి చెందిన బీళ్లలో మేపుకోనీయమని, అందుకగు పుల్లరి చెల్లిస్తామని కూడ కాటమరాజు అర్థించాడు. పుల్లరి అంటే ఒకరకమైనపన్ను.

మనుమసిద్ధి దయా స్వభావం కలవాడు. మంత్రులను, సేనాపతిని సంప్రదించాడు. బాగా పచ్చిక పట్టియున్న పాలేటి ఒడ్డునగల బీడుల్ని యిస్తున్నామని, అక్కడ పశువుల్ని మేపుకోవలసిందని ఆదేశం దూత ద్వారా పంపించాడు.

కాటమరాజు అందుకు సంతోషించాడు. పశువుల్ని తోలుకొని వెళ్లి మేపుకొని రండని భటులను ఆదేశించాడు. పశువులకు గ్రాసం లభించింది. అంతలో కనిగిరి సీమలో వర్షాలు పడ్డాయి. కనిగిరి సీమ కూడా పచ్చబడింది. ఇక పశువుల్ని తోలుకు రండని కాటమరాజు భటులకు వార్త పంపాడు. అనుకొన్న మాట ప్రకారం పుల్లరి చెల్లించ కుండానే పశువుల్ని తోలుకొని తిరిగి వచ్చేశారు. కనీసం తిరిగి వెళ్తున్నామనైనా మనుమసిద్ధి భటులకు తెలియ జేయ లేదు.

మనుమసిద్ధికిది అగౌరవ చర్యగాతోచింది. మంత్రులతోను సేనానితోను సమాలోచనలు జరిపాడు. రాజనీతి చతురుడైన ఒక బ్రాహ్మణుని కనిగిరి సీమకు దూతగా పంపించాడు. కాటమరాజు ఆ బ్రాహ్మణుని రాయబారాన్ని తిరస్కరించాడు. నిండు కొలువులో మనుమసిద్ధినిసైతం అవమానకరమైన మాటలన్నాడు. రాయబారి తెచ్చిన వార్తవిని మనుమసిద్ధి బాధ పడ్డాడు. ఉపకారానికి అపకారం జరుగుతోందని భావిం

చాడు. అయినా తొందర పడలేదు. పెద్దసభ జరిపించాడు. మండలంలోని ప్రముఖుల నందరినీ పిలిపించాడు. ఈ వ్యవహారంవలన కలిగే ఫలితాలను గురించి కూడా తీవ్రంగా అందరూ ఆలోచించారు. చివరకు యుద్ధం తప్పదని అంతా ఏకగ్రీవంగా నిర్ణయానికి వచ్చాడు. కాటమరాజు చూపిన అహంకారాన్ని, దురుసుతనాన్ని అణచకపోతే ముందు నెల్లూరు రాజ్యం మనుగడకే ముప్పువాటిల్ల గలదని అంతా భావించారు. మహావీరుడు బ్రాహ్మణోత్తముడు నగు ఖడ్గ తిక్కన సైన్యాధిపతి అయ్యాడు. యుద్ధానికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేయ బడ్డాయి.

ఈ గూఢచారుల ద్వారా ఈ సమాచారం కాటమరాజుకు తెలిసింది. ఇక తాను తగ్గితే ముప్పు తప్పదని తెలుసుకొన్నాడు. తాను కూడా యుద్ధప్రయత్నాలు ప్రారంభించాడు. పలనాటి భూపతి పద్మనాయుడు, కొండపల్లి మండలాధిపతి పిన్నమనాయుడు, దొన కొండ భూపతి అయితమరాజు మొదలగుగలలు మిత్రరాజులకు కూడా సాయపడమని ప్రార్థనా పత్రాలు పంపించాడు. వారినందరినీ కనిగిరికి పిలిపించు కున్నాడు. పుల్లరి మిషతో మనుమసిద్ధి కనిగిరి సీమను ఆక్రమించుకొనేందుకై వస్తున్నాడని, అతడు దురాక్రమణ పరుడని అందరికీ ఎక్కులు చెప్పాడు. కాటమరాజు మాటల్ని అంతా విశ్వసించారు. అంతేగాక ఎవరి స్వార్థం కూడా వాళ్లు చూచుకొన్నారు. ఈ రూపంలో నెల్లూరు మండలం కనిగిరి మండలం చితికి పోవడం మిగతావారికి అవసరం. అంతా కలిసి కాటమ రాజును బలపరుస్తున్నామని ప్రకటించారు. ఖడ్గ తిక్కన బ్రాహ్మణుడు గనుక, మరో బ్రాహ్మణ వీరుడగు బ్రహ్మరుద్రయ్యను తమ సైన్యాధిపతిగా అంతా కలిసి నియమించారు. బ్రహ్మరుద్రయ్యగొప్ప యోధుడు. ఖడ్గ తిక్కన, బ్రహ్మరుద్రయ్యలిరువురు సమ ఉజ్జీలైన మహావీరులే.

ఖడ్గ తిక్కన నాయకత్వాన 40 వేల మంది సైనికులు కనిగిరి సీమ మీదకు దండెత్తి వచ్చారు. పాలేటి ఒడ్డుకు అంతా చేరుకున్నారు. కాటమరాజు సైనికులు కూడా పాలేటి యావలి ఒడ్డకు చేరుకున్నారు. ఇరుపక్షాలకు సమరం ప్రారంభమైంది. గద,

ఖడ్గాది మారణ ఆయుధాలతో పోరు ముమ్మరంగా సాగింది. యుద్ధరంగంలో రక్తపు టేరులు ప్రవహించాయి. ఖడ్గతిక్కన స్వయంగా కదన రంగంలో దూకి శత్రుసైన్యాల మీద విరుచుకు పడ్డాడు. ఖడ్గతిక్కన ధాటికి తట్టుతో లేక కాటమరాజు సైనికులు ఎక్కడి వారక్కడ పారిపోవడం ఆరంభించారు. ఇక బ్రహ్మరుద్రునికి పరీక్షాసమయం ఆసన్నమైంది.

యుద్ధరంగంలో అడుగు పెట్టాడు. తన సైన్యాలను ఉత్తేజ పరిచాడు. తిన్నగా వెళ్లి ఖడ్గతిక్కనను ఎదుర్కొన్నాడు. బ్రహ్మరుద్రుడు ఖడ్గతిక్కనను ముందుకు సాగనీయ లేదు. దానితో కాటమరాజు సైనికులకు ధైర్యం కలిగింది. కాళ్లునిలువ ద్రొక్కు కొని ఎదురు దెబ్బ తీయటం ప్రారంభించారు. ఆ దెబ్బకు ఖడ్గతిక్కన సైన్యాలు అదిరి పోయాయి. వేలాది మంది వీరులు యుద్ధరంగంలో చనిపోయారు. ఇరు పక్షాలకు తీరని నష్టం కలిగింది. ఇంతలో ప్రొద్దుగుంకింది. ఆ నాటికి యుద్ధం చాలించారు.

ఖడ్గతిక్కన ఒక్క పర్యాయం సైన్యాల్ని పరిశీలించి చూసుకొన్నాడు. సైనికుల సంఖ్య బాగా తగ్గి పోయింది. కనుక తెల్లవారేసరికి అదనపు దళాలను యుద్ధరంగానికి తెచ్చుకోవాలి· దీనితో మరునాడు తాడోపేడో తేల్చివేయ వచ్చునని ఖడ్గతిక్కన నిర్ణయించు కొన్నాడు. ఈ విధంగా యుద్ధంలో విజయం పొందకుండా యింటికి తిరిగిరావడం ఖడ్గ తిక్కన జీవితంలో యిదే ప్రథమం. మరోమార్గం లేక తిక్కన నెల్లూరుకు బయలు దేరాడు. ఈ వార్త నెల్లూరు పట్టణమంతా వ్యాప్తమైంది. పురప్రజలు రకరకాలుగా తిక్కనను హేళన చేయసాగారు.

ఖడ్గతిక్కన తిన్నగా తన ఇల్లు చేరు కొన్నాడు. స్నానం చేద్దామని దొడ్లోకి వెళ్లాడు. అక్కడ స్త్రీల స్నానానికి వలె ఏర్పాట్లు చేయబడి ఉన్నాయి నులక మంచం చాటున నీటి బిందె, పసుపు ముద్ద పెట్టబడి ఉన్నాయి. ఖడ్గతిక్కనకు తలవంపులై పోయింది. విజయమో వీరస్వర్గమో అని విశ్వసించే ఆయన వీరపత్ని చెల్లాంబయే



స్వయంగా ఇట్టి ఏర్పాటు చేసింది. ఆ అవమానాన్ని దిగమింగి తిక్కన స్నానం చేశాడు. భోజనానికి లోనికి వెళ్లాడు. తిక్కనతల్లి ప్రోలాంబ అన్నం వడ్డించింది. కాని అన్నంలో ఆ వీరమాత విరిగిపోయిన పాలు పోసింది. "వైరులకు వెన్ను చూపి వచ్చావు. సమరరంగంలో నీశౌర్యం విరిగి పోయింది. ఈ పాలు కూడా విరిగి పోయాయి. మన వంశానికి అపఖ్యాతి తెచ్చావు. యుద్ధరంగంలో తిరిగి ప్రవేశించు. ఖడ్గతిక్కన అను బిరుదను సార్థకం చేసుకో. విజయం సాధించు, లేకపోతే వీరస్వర్గాన్నలంకరించు." అని తల్లి ఉద్బోధించింది.



ఖడ్గతిక్కన యిక అక్కడ నిలువ లేక పోయాడు. సైన్యాన్ని సమకూర్చుకున్నాడు. యుద్ధరంగానికి బయలుదేరాడు. ఆయన సతీమణి స్వయంగా తిక్కనను రణరంగానికి సాగనంపింది. ఖడ్గతిక్కన ప్రళయకాలరుద్రుడై రణరంగంలో ప్రవేశించాడు. ఈ పర్యాయం యుద్ధం మరింత తీవ్రంగా సాగింది. ఇరు పక్షాల సైన్యాలు బాగా పల్చబడి పోయాయి. ఖడ్గతిక్కన బ్రహ్మరుద్రులు యిరువురు ఒకరి నొకరు ఎదుర్కొన్నారు. భయంకరమైన ద్వంద్వ యుద్ధం సాగించారు. ఎవ్వరూ వెనుకడుగు వేయలేదు. ఇరువురికీ బలమైనగాయాలు తగిలాయి. ఒకరి ధాటికి మరొకరు తట్టుకోలేక పోయారు. ఇరువురులు యుద్ధరంగంలో నేలకొరిగి ప్రాణాలు కోల్పోయారు.

ఇరుపక్షాలలోను ఆర్తనాదం బయలుదేరింది. ఎక్కడి వారక్కడ పారిపోయారు. యుద్ధరంగ మంతా స్మశానవాటికలా మారిపోయింది. ఖడ్గతిక్కన గుర్రం బహు విశ్వాస పాత్రమైంది. తనయజమాని నేలకొరగడం గమనించింది. తెగిపోయిన ఖడ్గతిక్కన శిరస్సును నోట బట్టుకొని సింహపురి చేరుకుంది. కుమారుని మరణవార్తవిని తల్లి ప్రోలాంబ ప్రాణాలు విడిచేసింది. తిక్కన భార్య భర్త శిరస్సును ఒడిలో పెట్టుకొని చితిలోకి దూకి సహగమనమై పోయింది.

మనుమసిద్ధి మిగిలిన సైన్యాలతో యుద్ధరంగానికి వెళ్లాడు. అటు కాటమరాజు కూడా యుద్ధరంగంలో ప్రవేశించాడు. ఇరు పక్షాలకు భీకరమైన యుద్ధం జరిగింది. భూపతులిరువురూ ఈ యుద్ధంలో నిహతులై పోయారు. ఇరుపక్షాలు సర్వనాశనమయ్యాయి. పుల్లరిని గురించి పోరుసలిపి రాజ్యాలు రెండు నష్టపడి పోయాయి.

కానీ మహావీరుడు ఖడ్గతిక్కన కీర్తి ప్రతిష్టలు మాత్రం ఆంధ్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయి.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. రణతిక్కన ద్రోణాచార్యుని వలె రణవిద్యలో ఆరితేరినవాడు.
2. విమానాలు ఆకాశంలో పక్షులవలె ఎగురుతాయి.
3. మనిషి యంత్రాలవలె పని చేయలేడు.

4. గుర్రం కుక్కవలె విశ్వాసంగల జంతువు.

5. ఉత్తర భారత దేశంలో గంగానది వలె దక్షిణ ప్రాంతంలో గోదావరి పవిత్రమైన నది.

సూచన : పై వాక్యాల మాదిరి మూడు సొంత వాక్యాలు రాయండి.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. నెల్లూరు మండలాన్ని మనుమసిద్ధి అను సామంతరాజు పరిపాలిస్తూ ఉండేవాడు.

2. పూర్వం మగధ రాజ్యాన్ని అశోకుడు పాలిస్తూ ఉండేవాడు.

3. పూర్వం కాశీలో సోమనాథుడు అనే బ్రాహ్మణుడు నివశిస్తూ ఉండేవాడు.

4. మా ఊళ్లో పూర్వం ఒక సన్యాసిని ఉండేది.

5. మా ఊరి అడవిలో అనేక వన్య మృగాలు ఉండేవి.

III ఉదాహరణ చూడండి. అ విధంగా కింద ఇచ్చిన వాక్యాలను మార్చండి. వాని ప్రయోగం తెలుసుకోండి.

ఉదా : 1. నువ్వు మా ఇంటికి రా (సీత)

జవాబు —— నువ్వు సీతను మా ఇంటికి రానివ్వు.

2. మీరు మాయింటికి రండి.

జవాబు —— మీరు సీతను మా ఇంటికి రానివ్వండి.

(అ) నువ్వు అన్నం తిను (రాముడు)

(ఆ) మీరు కథ చెప్పండి (నేను)

(ఇ) నెల్లూరి మండలానికి చెందిన బీళ్లలో మీరు పశువులను మేపుకోండి (కాటమరాజు)

(ఈ) నువ్వు యుద్ధరంగంలో బాగా యుద్ధంచెయ్యి (సైనికులు)

(ఉ) మీరు ఈ పుస్తకాల డబ్బు ఇవ్వండి (గోపీ)

IV కింది వానిని జతపరచండి:

A	B
కాటమరాజు	పలనాటిరాజు
తిక్కన	కనిగిరిరాజు
బ్రహ్మరుద్రయ్య	సింహపురి రాజు
పద్మనాయుడు	తిక్కన భార్య
చెల్లాంబ	కొండపల్లి రాజు
ప్రోలాంబ	తిక్కనతల్లి
పిన్నమనాయుడు	కాటమరాజు సేనాని
	మనుమ సిద్ధి సేనాని

V కింది జాతీయాలను సొంత మాటలలో ఉపయోగించండి:

తలవంపులగు — వీరస్వర్గమలంకరించు

దిగమ్రింగు — పల్చబడిపోవు

వెన్నుచూపు — వెనకడుగు వేయు

తాడో పేడో తేల్చు

VI కింద పదాలకు వివరణ ఇవ్వబడింది. సరైన వివరణతో జతపరచండి :

పదం	వివరణ
1. పుల్లరి	అ. పంటలు పండించని భూమి
2. బీడు	ఆ. ఏదైనా సమాచారం తెలుపడానికి పంపబడేవాడు
3. గూఢచారి	ఇ. రహస్యంగా సమాచారాలు తెలుసుకొనేవాడు
4. సమఉజ్జీ	ఈ. పశువులు మేపుకోవటానికి చెల్లించే పన్ను
5. గ్రాసం	ఉ. ఇంటివెనుక ప్రదేశం
6. దొడ్డి	ఊ. సమానమైన బలం గలవాడు
	ఋ. పశువుల మేత

VII ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. ఖడ్గతిక్కన ఎవరు?
2. కాటమరాజు భటులకు ఏమని వార్త పంపాడు?
3. ఖడ్గతిక్కన భార్య, తల్లి తిక్కనకు ఎలా సత్కారం చేశారు?
4. ఖడ్గతిక్కన గుర్రం ఏ చేసింది?

VIII కింది అంశాన్ని మాతృభాషలోకి అనువాదం చెయ్యండి :

పూర్వం సూర్యవంశంలో త్రిశంకుడనే రాజుకు సత్యవ్రతంలో ప్రసిద్ధి కెక్కిన హరిశ్చంద్రుడు జన్మించి అయోధ్యను రాజధానిగా చేసుకొని పాలిస్తూ ఉండేవాడు. అతని

భార్య చంద్రమతి. కుమారుడు లోహితాస్యుడు. ఒకరోజు ఇంద్రుడు దేవలోకంలో తన సభలో ప్రపంచంలో సత్యవ్రతుడు ఎవరని సభాసదులను అడిగాడు. అందుకు వశిష్టుడు హరిశ్చంద్రుడని సమాధానం చెప్పాడు. అప్పుడు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని చేత అబద్ధం చెప్పిస్తానని శపథం చేశాడు. తర్వాత హరిశ్చంద్రుని దగ్గరకు వెళ్లి యజ్ఞం చేయడానికి డబ్బు ఇవ్వమని అడిగాడు. డబ్బు తర్వాత తీసుకొంటానని చెప్పాడు. పిదప అనేక కష్టాలు కలిగించి రాజ్యం దానంగా పొందాడు. రాజ్యాన్ని తీసుకొన్న తర్వాత యజ్ఞధనం ఇవ్వమని అడిగాడు. అప్పుడు ఇచ్చిన మాటకోసం రాజుతన భార్యను కొడుకును అమ్మాడు. వీరబాహుడను వాని వద్ద తనే అమ్ముడు పోయాడు. ముని ఋణం తీర్చాడు. అందుకే సత్యహరిశ్చంద్రుడని పేరు నిలిచిపోయింది.

12. మారిషస్ దీవి

ద్వీపం	వలస	కూడలి	దీవి
శాతం	అడ్డు	నైఋతి	జనాభా
చాటు	మట్టం	గుర్తించు	నిదర్శనం
వజ్రం	అధికారంసాగించు	వలస	

భిన్నత్వంలో ఏకత్వానికి ఉదాహరణ భారతదేశం. ఇక్కడ ఎన్నో భాషలు, మతాలు ఉన్నా అందరూ కలిసి దేశ సౌభాగ్యానికి కృషి చేస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి చిన్న ద్వీపమే మారిషస్. ద్వీపాన్ని దీవి అని కూడా తెలుగులో అంటారు. నాస్యూ అధినేత అయిన ప్రిన్స్ మారిస్ (Prince Maurice) పేరున ఈ దీవికి మారిషస్ అనే పేరు వచ్చింది.

మారిషస్ దీవి హిందూ మహాసముద్రంలో మనకు నైఋతి దిశగా సుమారు 1250 మైళ్ల దూరాన మకరరేఖకు దగ్గరగా ఉంది. ఈ దీవి పొడవు 39 మైళ్లు. వైశాల్యం 720 చదరపుమైళ్లు. దీని భూమట్టం సముద్రమట్టానికి సుమారు 1000 నుండి 2000 అడుగుల ఎత్తున ఉన్నది. చుట్టూ సముద్రం చిన్న చిన్న కొండలతో చూడటానికి అందంగా ఉన్న దీవి ఇది. దీనిని ప్రకృతి సౌందర్యానికి పుట్టినిల్లు అంటారు. ఇది హిందూ మహాసముద్రంలో నక్షత్రమనీ, వజ్రమనీ కీర్తింపబడుతున్నది. ఈ దీవికి ముఖ్య పట్టణం పోర్టు లూయిస్.

దీవులంటే సాధారణంగా ఆదిమ వాసులకు నివాస స్థానాలని అందరూ అనుకొంటారు. కాని మారిషస్ దీవిలో ఆదిమ వాసులు మాత్రం లేరు. అందరూ వలస వెళ్లిన వాళ్లే. భారతీయులూ, చైనీయులూ, ఆంగ్లేయులు, ఫ్రెంచివారూ వలసలు వెళ్లి అక్కడ స్థిర నివాసాలేర్పరచు కొన్నారు. వీరిలో భారతీయుల సంఖ్య ఎక్కువ. ఆ దీవిలో భారతీయులు 68 శాతమూ, చైనీయులు 3 శాతమూ, మిగిలినవారు 39 శాతమూ ఉన్నారు. ఈ మిగిలిన వారిలో ఆంగ్లేయులు, ఫ్రెంచివారూ, డచ్చివారూ మొదలైన వారున్నారు. ఈ దీవి జనాభా సుమారు 8,50,000 (ఎనిమిది లక్షల యాభై వేలు). ఈ జనాభాలో 68 శాతమున్న భారతీయులలో కూడా వివిధ భాషలకు వివిధ మతాలకు చెందిన వారున్నారు.

మారిషస్ దీవిని మొట్ట మొదట 16వ శతాబ్దంలో అరబ్బులు గుర్తించారట. కాని తర్వాత పోర్చుగీసు వారు దీనిపై మొదట కాలు మోపారు. డచ్చివారు దీన్ని ఆక్రమించుకోడానికి ప్రయత్నం చేశారు. చివరకు 1721 లో ఫ్రెంచివారు దీనిపై అధికారాన్ని సాధించారు. వారు సుమారు 90 సంవత్సరాలు ఈ దీవిపై అధికారం సాగించారు. 1820 లో ఈ దీవి బ్రిటిష్‌వారి ఆధిపత్యం కిందికి వచ్చింది. బ్రిటిష్‌వారు దాదాపు నూటయాభై సంవత్సరాలు పరిపాలించారు. తర్వాత ఈ దీవికి 1968 లో స్వాతంత్ర్యం లభించింది.

భిన్న మతాల, భిన్న జాతుల, భిన్న భాషల కూడలి మారిషస్. అక్కడ క్రైస్తవులూ, హిందువులూ, మహమ్మదీయులూ, బౌద్ధులూ మొదలైన మతాల వారున్నారు. అలాగే హిందీ, తెలుగు, తమిళం, మరాఠీ, ఫ్రెంచ్, ఇంగ్లీషు మొదలైన భిన్న భాషలు ఉన్నాయి. భారతీయులు, ఫ్రెంచ్‌వారు, ఇంగ్లీషువారు, ఆఫ్రికనులు మొదలైన దేశాల వారు ఉన్నారు. ఇలాంటి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించు కొని ముందుకు పోతున్న చిన్న దీవి మారిషస్. బహువంశీయ, బహుదేశీయ సమాజం దేశ వికాసానికి అడ్డురాదు అని ప్రపంచానికి చాటు తున్న దేశం ఇది.

ఈ దీవిలో భారతీయ సాంప్రదాయాలు కూడా ఆదరింప బడుతున్నాయి. అక్కడి దేవాలయాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. భారతీయ పండుగలను ఆదేశంలో బాగా జరుపుకుంటారు. పదిమంది కలసి జరుపుకొనే ముఖ్య పండుగలు దీపావళి, న్యూయియర్, శివరాత్రి.

ఈ దీవిలో భారతీయులు వ్యవసాయాన్ని చైనీయులు వ్యాపారాన్ని ముఖ్యంగా తమచేతుల్లోకి తీసుకున్నారు. ఈ దీవిలో ముఖ్యమైన పంట చెరకు. పంచదార ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు.

భిన్నత్వంలో ఏకత్వానికి చక్కని నిదర్శం మారిషస్.

అభ్యాసాలు

1 మౌఖిక అభ్యాసం చేయండి :

1. మారిషస్ దీవిని మొట్ట మొదట 16 వ శతాబ్దంలో అరబ్బులు గుర్తించారట.
2. ఇప్పుడు మా ఇల్లు ఉన్న చోట పూర్వం ఒక పెద్ద చెట్టు ఉండేదట.
3. చిన్నతనంలో రంగారావు బాగా అల్లరి చేసేవాడట.
4. పోలీసులు నిన్న సాయంత్రం దొంగలను పట్టు కొన్నారట.
5. మీరందరూ రేపు ఉదయం ఎనిమిది గంటలకే బడికి వెళ్లాలట.

II మౌఖిక అభ్యాసం చేయండి:

1. మారిషస్ దీవిలో ఆదిమవాసులు మాత్రం లేరు. అందరూ వలస వెళ్లినవాళ్లే.
2. ఎవరూ పని చేసే వాళ్లు లేరు. అందరూ సలహాలు చెప్పే వాళ్లే.
3. సహాయం చేసే వాళ్లు ఎవరూ లేరు. అందరూ మాట్లాడే వాళ్లే.
4. మా ఊళ్లో అద్దెకు ఇళ్లు లేవు. అన్ని సొంత ఇళ్లే.

III ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది వాక్యాలను మార్చండి.

ఉదా: ఇది చూడటానికి అందగా ఉన్నదీవి.

జవా: చూడటానికి అందంగా ఉన్న దీవి ఇది.

1. ఇవి చదవటానికి మంచిపుస్తకాలు.
2. వాళ్లు ఆ ఆఫీసులో పనిచేసేవాళ్లు.
3. అవి మా ఇంట్లో ఉన్న కుక్కలు.
4. గాంధీజీ ఎప్పుడూ మంచి చెప్పేవారు.
5. నేను చిన్నతనంలో ఎక్కువగా తిరిగేవాణ్ణి.

IV ఉదాహరణ చూడండి ఆ విధంగా కింది వాక్యాలను విడదీయండి.

ఉదా: మారిషస్‌లో క్రైస్తవులూ, హిందువులూ, మహమ్మదీయులూ, బౌద్ధులూ ఉన్నారు.

జవా: మారిషస్‌లో క్రైస్తవులు ఉన్నారు.

మారిషస్‌లో హిందువులు ఉన్నారు.

మారిషస్‌లో మహమ్మదీయులు ఉన్నారు.

మారిషస్‌లో బౌద్ధులు ఉన్నారు.

1. రాముడూ, గోపీ, సుశీల, విమల పాటలు పాడు తున్నారు.

2. రేపు నేనూ మానాన్నగారు, మా అమ్మగారు, సినిమాకు పోతున్నాం.

3. తెలుగు, తమిళం, మళయాలం, కన్నడం దక్షిణ దేశంలో ప్రముఖ భాషలు.

4. దీపావళి, సంక్రాంతి, శివరాత్రి, హోలీ హిందువుల పండుగలు.

V కింది వానిని సొంత వాక్యాలలో ఉపయోగించండి :

కీర్తింపబడు	గుర్తించు
నివాసస్థానం	కూడలి
వలస	జరుపుకొను
స్థిర నివాసం	

VI కింద A గ్రూపులో కొన్ని శబ్దాలు B గ్రూపులో వానికి అర్థాలు ఇవ్వబడ్డాయి. సరైన వానితో కలపండి :

A గ్రూపు	B గ్రూపు
కూడలి	తెలియజేయు
చుట్టూ	రకరకాల
చాటు	కలిసే చోటు
ద్వీపం	అన్నివైపులా
ఆధిపత్యం	అధికారం
	దీవి

VII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. మారిషస్ దీవి ఎలాంటి దీవి? అది ఎక్కడ ఉన్నది?
2. మారిషస్‌కు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది? అంతవరకు దాని చరిత్ర ఏమి?
3. మారిషస్‌లో ఉన్న వారిని గురించి మీకు తెలిసినది సొంత వాక్యాలలో రాయండి.

VIII మీకు తెలిసిన ఒక చిన్న దీవిని గురించి 15 వాక్యాలలో రాయండి.

IX కింది అంశాన్ని తెలుగులోకి అనువాదం చెయ్యండి.

विज्ञान की उन्नति और समाज कल्याण के लिए मुद्रण यंत्र से बहुत सहायता मिली है। यह भी कहा जा सकता है कि आधुनिक युग का आरंभ मुद्रण यंत्र से ही हुआ है। हर क्षेत्र में मुद्रण यंत्र ने नये मार्ग खोले है। साहित्य भी मुद्रणयंत्र की सहायता से बहुत प्रचार और प्रसार पा रहा है। सिर्फ इतना ही नहीं मुद्रण यंत्र ने साहित्यको सर्वजन सुलभ बना दिया है।

हर क्षेत्र	=	ప్రతిరంగం
पाना	=	పొందుట
सिर्फ इतना ही नहीं	=	ఇంతేకాకుండా
सर्वजन सुलभ	=	అందరికీ సులభం

13. స్నేహం

గుర్తుపట్టు	వెదుకు	చిక్కులు	ముసుగు
బోసి	సానుభూతి	బట్టీ పెట్టు	పోగొట్టుకొను
తేలిక	పగులు	పంచుకొను	మెడ
వలపు	దించు	గుండె	దివ్వె
అతిశయించు	వాడుకొను	నమ్మి	పాముకొను
అప్పగించు			

"స్నేహం"

పదం బావుంది కదూ! పదం బావుండడ మేమిటి? అవును. పదాల్లోనూ మంచివీ, చెడ్డవీ ఉంటాయి–మనుషుల్లోలాగా. మనుషుల్ని చూడగానే గుర్తుపట్టలేంవారికి మానవత్వపు ముసుగుంది. భర్తృహరి సుజన, దుర్జన పద్ధతిని తెలిపాడు. అవన్నీ చదవండి, బట్టీ పెట్టండి. అయినా గ్రహించ లేరు. పదాలు అలాంటివిగావు. పలుకగానే తెలిసిపోతాయి. స్నేహం, శాంతి, వెన్నెల, వలపు – ఈ పదాల్లోనే హాయి ఉంది. ఆనందం ఉంది. అలాగే వైరం, యుద్ధం, చీకటి! ఎలా ఉన్నాయి ఈ పదాలు? ఏదో భయాన్ని సూచించడం లేదూ! మంచి పదాలంటే నాకు చాలా ఇష్టం. మంచిదనం అంటే మక్కువ. అలా అంటే అంతామంచి లేదుగా జీవితంలో! వెలుగు చీకట్లే జీవితం. కాదంటారా?

" స్నేహం "

అది వెలుగుకు చిహ్నం. స్నేహానికి రెండర్థాలున్నాయి. అది మీకూ తెలుసు. ఒకటి చెలిమి రెండవది చమురు. చమురంటే నూనె. తైలం కూడా. తైలం అంటే ఇవ్వాళ్టి అర్థం వేరు. డబ్బుకు తైలం అని వాడుతున్నారు. అవును అదీ తైలమే. అది లేకుంటే బతుకు వెలగదు. కాని నేననేది మైత్రి—చెలిమి. ఇది వాస్తవంగా జీవితానికి చమురు లాంటిది. బతుకును దివ్వె అనుకుంటే అది వెలగడానికి స్నేహం అవసరం.

స్నేహితులు లేకుండా బతికేవారున్నారంటే నేను నమ్మను. మనిషి సంఘజీవి అది మీకు తెలుసు. సంఘం అంటే జనసముదాయమా? కాదు. అయినా అనుకుందాం. మీరు సినీమా కెళ్లారు. మీతో వేయిమంది వస్తారు. ఒక్క మిత్రుడన్నా లేకుంటే ఎలా ఉంటుంది? బోసిగా ఉంటుంది, రిక్తంగా ఉంటుంది. ఏదో పోగొట్టుకున్నట్లుంది. ఒక్క మిత్రుడు దొరికాడనుకోండి, నిండుగా ఉంటుంది. హాయిగా ఉంటుంది. అతనితో మన భావాల్ని పంచుకోగలం. ఆనందాన్ని పంచుకోగలం.

ఆనందాన్ని పంచుకోడానికి మిత్రులు కావాలా? అంతేనా మీరనేది? కాదు. దుఃఖాన్ని పంచుకోవడానికే మిత్రులవసరం. ఆనందాన్ని కూడా అందరూ పంచుకోలేరు. కొందరే పంచుకోగలరు. "అన్ని బరువులూ దింపేవారున్నారు, దుఃఖపు బరువు దింపే వారేరి?" అని అడుగుతాడొక ఉర్దూ కవి. ఉన్నారని నా జవాబు. వాళ్లేమిత్రులు.

నాకో మిత్రుడుండేవాడు. అతనికి ఒక ఫలితం దక్కింది. ఆనందం అతిశయించింది. నాదగ్గరికి పరిగెత్తివచ్చాడు. అది నాతో పంచుకునేదాకా నిలవ లేక పోయాడు, నేను దాన్ని పంచుకోకుంటే బతికేవాడు కాడేమో! అతనికీ ఒక ఆపద వచ్చింది. దాపు పెట్టుకున్నాడు. బయట పెట్టడు. కుములు తున్నాడు. అనేక విధాల చెప్పాను వినందే? వినలేదు. ఆ బాధతోనే గతించాడు, బాధను పంచకోలేక పోయాడు. మిత్రుడుండీ మరచిపోయాడు. ఏం సాధించాడు? ఏం బావుకొన్నాడు? మమ్మల్నందరినీ పీడించి వెళ్లి పోయాడు. అతడు స్నేహాన్ని గుర్తించలేదు—చమురు చెల్లి పోయింది. అందుకే మిత్రులకు చెప్పుకోవాలి. కొంత తేలిక అవుతుంది. జీవితానికి చమురు లభిస్తుంది.

ఒకసారి నేను చాల చిక్కుల్లో ఉన్నాను. డబ్బు కాస్త పెద్ద మొత్తంలో అవసరం అయింది. చాలా మందిని అడిగాను. అంతా సానుభూతి చూపారు. తమ ఇబ్బందులు తెలిపారు అంతే. ఎవరూ ఇవ్వలేదు. విధి లేక ఒక మిత్రుని దగ్గరికి వెళ్లాను. డబ్బు కోసం వెళ్ల లేదు. విషయం వివరిస్తామని వెళ్లాను. అక్కడే భోం చేశాం. ఎంతో తేలిక అయింది నాకు. తెల్లవారి వచ్చేస్తున్నాను. తన భార్య మెళ్లో గొలుసు తెచ్చి నా చేతిలో పెట్టాడు. ఆ ఆత్మీయతకు నాగుండె చెమర్చింది. నేను వద్దన్నాను. వారించాను. వినలేదు. అది తీసుకోకుంటే ఏడ్చేట్టున్నాడు. తీసుకున్నాను. కాని వాడుకో లేదు. వారం తర్వాత డబ్బు దొరికిందని అబద్ధం ఆడి గొలుసు అతనికి అప్పగించాను.

అందరికీ అలాంటి మిత్రులుండరు. మంచి మిత్రులు దొరకటం అదృష్టం కదూ!

"త్వం వయస్యో ఽ సి మేహృద్యో
హ్యేకం దుఃఖం సుఖం చనౌ"

అంటాడు సుగ్రీవుడు రామునితో.

"నీవు నాకు మిత్రుడవై నావు. ఇహా నీ దుఃఖం నా దుఃఖం ఒకటే. నీ సుఖమూ నా సుఖమూ ఒకటే."

ఏమంటారు? "స్నేహం" మంచి పదం కదూ!

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి:

1. బతుకు దివ్వె అనుకొంటే అది వెలగడానికి స్నేహం అవసరం.

2. నువ్వు పరీక్ష వ్రాసుగావాలి అనుకొంటే బాగా చదవటం అవసరం.

3. దేశం బాగు పడాలి అనుకొంటే అందరూ కష్టపడి పని చేయాలి.

4. నిన్ను అందరూ ప్రేమించాలి అనుకుంటే నువ్వు ఎవ్వరినీ దూషించకు.

5. పుస్తకాలు ఇప్పుడు కావాలనుకొంటే నువ్వు ఇప్పుడే మా ఇంటికి రావాలి.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. నేను విషయం వివరిద్దామని మా స్నేహితుడి ఇంటికి వెళ్లాను.

2. మేము బజారుకు వెళ్దామని బయల్దేరుతున్నాము.

3. ఆయన మా బంధువుల క్షేమ సమాచారం చెబుదామని మా ఇంటికి వచ్చారు.

4. రాముడు మంచి చేద్దామని వెళ్తే వాడికి చెడు ఎదురైంది.

5. సీత సినిమాకు వెళ్దామని బయలుదేరి నాటకానికి వెళ్లింది.

సూచన : ఇలాంటి వాక్యాలు మూడు రాయండి.

III ఉదాహరణ చూడండి — కింది వాక్యాలను అలా మార్చండి :

ఉదా : నేను నా స్నేహితుడి ఆనందాన్ని పంచుకోకుంటే బతికే వాడు కాడు.

జవా : నేను నా స్నేహితుడి ఆనందాన్ని పంచకోకుంటే బతికే వాడు కాడేమో!

1. నీ సహాయం లేకపోతే నేను పరీక్ష వ్రాసయ్యే వాడిని కాను.

2. రామారావు డబ్బు ఇవ్వక పోతే సీత పరీక్ష ఫీజు కట్టేది కాదు.

3. విద్యుచ్ఛక్తి లేకపోతే విజ్ఞానం ఇంత అభివృద్ధి పొందేది కాదు.

4. గోపీ స్నేహాన్ని సురేశ్ గుర్తించ లేదు.

5. బాబు ఏడుస్తున్నాడు. అతనికి ఆకలి అవుతూంది.

IV ఉదాహరణ చూడండి. కింది వాక్యాలను ఆ విధంగా మార్చి రాయండి:

ఉదా: రాముడు కొడ్తాడు

జవా: రాముడు కొట్టేట్టున్నాడు

1. పిల్లవాడు ఏడుస్తాడు.
2. సరళ గోడ మీద నించి కింద పడుతుంది.
3. సైనికులు ఓడిపోతారు.
4. ఇప్పుడు వాన కురుస్తుంది.
5. ఈ మేడ కూలుతుంది.

V A వరుసలో శబ్దాలకు B వరుసలో అర్థాలు వున్నాయి. వాటిని జతపరచండి.

A	B
వలపు	దీపం
దివ్వె	గుర్తు

చమురు	నూనె
సముదాయం	గుంపు
ఆపద	ప్రేమ
తెల్లవారి	కష్టం
	ఉదయం

VI కింది వానిని సొంత వాక్యాలలో ఉపయోగించండి :

గుర్తుపట్టు	బాధను పంచుకొను
బట్టీపట్టు	గుండెలో చిచ్చుపెట్టుకొను
బయటపెట్టు	

VII కింది ఖాళీలను పూర్తి చేయండి :

1. వెలుగు చీకట్లే ——— .
2. స్నేహానికి రెండర్థాలున్నాయి. ఒకటి నూనె రెండోది ——— .
3. మనిషి ఒంటరిగా ——— .
4. మంచి మిత్రులు దొరకటం ——— .

VIII కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :

1. హాయి కలిగించే పదాలు ఏవి? భయాన్ని సూచించే పదాలు ఏవి?

2. ఉర్దూకవి ఏమని చెప్పాడు? దానికి రచయిత సమాధానం ఏమి?

3. రాముడు సుగ్రీవుడితో ఏమన్నాడు?

4. కింది విషయాలపై సొంత మాటలలో రాయండి:

ప్రేమ; భయం.

IX తెలుగులోకి అనువాదం చేయండి:

"माँ" शब्द बहुत सुखदायक है। साधारणतः बच्चे के द्वारा सब से पहले उच्चरित होनेवाला शब्द 'माँ' है। जब हमें कष्ट घेरते हैं या हृदय को टीस लगती है तब याद आनेवाला शब्द हैं "माँ"। माँ की गोद में शाँति है, सुख है, संतोष है और इनसे अधिक तृप्ति है। स्नेह प्रेम, त्याग, सान्त्वना इन सभी की मूर्ति माँ है।

उच्चरित होनेवाला	= ఉచ్చరింపబడు
याद आनेवाला	= తలపుకువచ్చే
सान्त्वना	= ఓదార్పు
घेरना	= చుట్టుముట్టు
गोद	= ఒడి

14. సినిమాలు : విద్యార్థులు

(శ్రీ యన్. టీ. రామారావుగారితో సంభాషణ)

నిష్ఠూరం	చిట్టి	స్పందించు	పర్యవసానం
కనీసం	పదును	శిక్ష	ప్రవర్ధమానం
వ్యామోహం	అభిప్రాయం	బాట	రాణించు
సరళి	నెత్తురు	శుభాకాంక్షలు	సాటి
మహదవకాశం	తప్పదు	మరమ్మత్తు	జారవిడుచు
నిష్పక్షపాతం	ఉపాధి		

రామచంద్రరావు : నమస్కారమండీ రామారావుగారూ! సినిమాలవల్ల చెడు ఎక్కువంటారు – మీ ఉద్దేశ్యమేమిటండీ!

రామారావు : చెడు తియ్యగా ఉంటుందంటారు మన పెద్దలు. మంచి నిష్ఠూరం, చెడు ఆకర్షవంతం అంతే. కాని చిత్రాలవల్ల చెడి పోతున్నారంటే మాత్రం నేను నమ్మను. చెడు చేసినవారి పర్యవసానం ఏ చిత్రంలో అయినా దుఃఖాంతంగా ఉంటుంది. ఆ చెడుకు శిక్ష తప్పకుండా అనుభవించడం తప్పనిసరి. శిక్షకే సిద్ధపడి ఆ చెడునే పరమార్థంగా తీసుకొంటే అటువంటి విద్యార్థులను నీతిని బోధించే వాళ్ల చదువులు కూడా బాగు చెయ్యలేవు.

రామచంద్రరావు: "సినిమాకళ వ్యాపారంగా మారింది" — దీనిపై మీ అభిప్రాయం ఏమిటండి?

రామారావు: ధనార్జనే పరమార్థంగా పెట్టుకున్న వ్యాపార సరళిలో ఈ నాడు చిత్ర నిర్మాణం సాగుతున్నది. గనక చిత్రపరిశ్రమ వ్యాపారార్థకం అంటూ ఒప్పుకోక తప్పదు. తన డబ్బుతో సాటి మనుషులను మరమ్మత్తు చేసే యోగిపుంగవుడు కాదు నిర్మాత. తనకుమాలిన ధర్మం లేదన్నట్టు తను బ్రతకాలి తనతో సహకరిస్తున్న పరిశ్రమలో వారందర్నీ బ్రతికించాలి. ఈ స్వార్థం దాటింతర్వాతే పరమార్థం. అయినా నిష్పక్షపాతంగా చూస్తే ప్రతి చిత్రంలో ఏదో పరమార్థం ఇంతో అంతో ఉండక పోదు. అది గ్రహించేవారి సంస్కారాన్ని బట్టి కూడా ఉంటుంది.

రామచంద్రరావు: బాలల చిత్రాలు వారి సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరం కదా? అట్లాంటి చిత్రాలు నేడు చాలా తక్కువగా వస్తున్నాయి. దీనికి మీరేమంటారు?

రామారావు: మీరన్నది సత్యమే. నిజంగా ఈ నాడు బాలల కోసం తయారయ్యే చిత్రాలు చాలా తక్కువగా వస్తున్నాయని చెప్పవచ్చు. తక్కువే కాదు అరుదు కూడాను. వ్యాపారాత్మకంగా చిత్రనిర్మాణం సాగుతున్న ఈ రోజుల్లో చిత్ర నిర్మాణంలో వారంతా తమ సంగతేగాని తమ బిడ్డల సంగతే మరచిపోయారు. ఇటువంటి సమస్యలు గమనించి బహుళ ప్రభావంగల చిత్ర నిర్మాణాలు ప్రజాప్రభుత్వం చేపట్టి సృజనాత్మంగా భావి పౌరులైన మన చిట్టిదేవుళ్లకు దైవత్వం ప్రసాధించే విధంగా ఆదర్శవంతమైన బాలల చిత్రాలు నిర్మించడం, అటువంటి వాటిని ప్రోత్సహించడం మన ప్రభుత్వ కనీస ధర్మం. ఎంతో శ్రమతో బోధించవలసిన మంచిని సత్యాన్ని, విజ్ఞానాన్ని,

కొద్దివ్యవధిలో హృదయానికి హత్తుకు పోయేటంత బలంగా బోధించే శక్తి కలిగినది నేటి సినిమా. దానిని బాలల బుద్ధిశక్తికి వారి అభివృద్ధికి తప్పక మనం ఉపయోగించుకోవాలి.

రామచంద్రరావు : ఇతిహాసాలు చిత్రాలుగావస్తే నేటి దేశపరిస్థితులు మారే అవకాశం ఉందంటారా ?

రామారావు : గతమే మన ప్రస్తుతానికి పునాది. అది లేనిదే ఇది లేదు. మన సంస్కృతి, మన ఆచారం, మనకట్టుబాట్లు ఈ నాటివి కావు. యుగాలు మారినా మన హిందూ సాంప్రదాయం ప్రవర్ధమానంగానే ఉంటుంది. సత్యంలో, ధర్మంలో, మతంలో ఏ మార్పూ లేదు. రాదు. ఎప్పుడూ రాలేదు కూడా అనాటి శ్రీరామచంద్రుని పితృవాక్య పరిపాలన, లక్ష్మణస్వామి భ్రాతృ భక్తి, సీతా మహా సాధ్వీసౌశీల్యం, ఈ నాటికీ ఏ నాటికీ మనకు వెలుగు బాటలు. కృష్ణపరమాత్మని గీతాప్రబోధం మన కందరికీ కర్తవ్యం. మన నెత్తుర్లో జీర్ణించి పోయిన మన సంస్కృతికి ప్రతిబింబాలే మన ఇతిహాసాలు. అవే మనకు సర్వదా ధర్మోపనిషత్తులు. అవి లేనిదే మనం లేము.

రామచంద్రరావు : నటరత్నగా మీరు విద్యార్థులకిచ్చే సలహా ఏమిటి ?

రామారావు : విద్యార్థిసోదరులకు నేనెప్పుడూ చెప్పేది ఒక్కటే. నటన మీద వ్యామోహంతో విజ్ఞానం సంపాదించుకునే మహదవకాశం జీవితంలో జారవిడుచుకోవద్దనే సోదర విద్యార్థులందరికీ నా సలహా. విద్యతో పాటు వారి వారి మనస్తత్వానికి సరిపడే విద్యలెన్నైనా అభ్యసించవచ్చు. స్వాతంత్ర్యభారత పౌరునిగా తన భవిష్యజ్జీవితంలో

దేనినైనా ఉపాధిగా స్వీకరించవచ్చు. గౌరవంగా బ్రతుకవచ్చు. కానీ ఈ జీవితంలో పోగొట్టుకొన్నది ఏదీ తిరిగి జీవితంలో సాధించలేము కూడా! అంతులేని విజ్ఞాన సాగరాన్ని ఈ విద్యార్థి దశలో ఎంత మథించగలిగితే మతి అంత పదునౌతుంది. ఒక సినిమా మీదే కాదు ఏ ఇతర వ్యామోహంలో పడ్డా ఈ జీవితం పతన మౌతుంది. మీ కసలా వ్యామోహమే అక్కర లేదు. మీకా అర్హతే ఉంటే ఏ నాటికైనా ఈ సినిమాలోనే కాదు ఏ వృత్తిలోనైనా మీరు తప్పక రాణించగలరు. రాణిస్తారు. మీకు నా శుభాకాంక్షలు.

రామచంద్రరావు : వస్తానండీ! నమస్కారం.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి :

1. నిష్పక్షపాతంగా చూస్తే ప్రతి చిత్రంలో ఏదో పరమార్థం ఇంతో అంతో ఉండకపోదు.
2. ప్రతివ్యక్తి ఇంతో అంతో దేశంకోసం కృషి చేస్తే దేశం బాగా అభివృద్ధి చెందుతుంది.
3. అంతో ఇంతో తెలివి ఉంటేనే మనం ఈ ప్రపంచంలో ముందుకు పోతాము.

4. పెద్దలు చెప్పిన మాటలు వింటేనే పిల్లలు అంతో ఇంతో బాగు పడతారు.

II మౌఖిక అభ్యాసం చేయండి :

1. రామారావు వచ్చాడు గనక నేను ఇక ఇంటికి పోతాను.
2. వ్యాపార సరళిలో పరిశ్రమ సాగుతున్నది గనక సినిమా వ్యాపారార్థం అని ఒప్పుకోక తప్పదు.
3. గోపీ ఇప్పుడు కష్టాల్లో ఉన్నాడు. ముందు గోపీ నాకు సహాయం చేశాడు గనక ఇప్పుడు వాడికి సహాయం చేయాలి.
4. సురేశ్ నేను అడిగినప్పుడు డబ్బు ఇచ్చాడు గనక అతనికి ముందు డబ్బు ఇవ్వాలి.

III ఉదాహరణ చూడండి. ఆ విధంగా కింది వాక్యాలను కలపండి :

ఉదా : యుగాలు మారాయి. కాని మన సాంప్రదాయం ప్రవర్ధమానం గానే ఉంటుంది.

జవా : యుగాలు <u>మారినా</u> మన సాంప్రదాయం ప్రవర్ధమానం గానే ఉంటుంది.

1. నాకిమ్మని సురేశ్ రమేశ్‌కు డబ్బు ఇచ్చాడు. కాని వాడు నాకింతా ఇవ్వలేదు.
2. డాక్టరుగారు మంచి మందులే ఇచ్చారు. కాని రోగి బతకలేదు.
3. మాష్టరుగారు పాఠాలు బాగానే చెప్పారు. కాని విద్యార్థులు వినలేదు.

4. విజ్ఞాన శాస్త్రం బాగా అభివృద్ధి పొందింది. కాని సాధారణ మానవుడు అలాగే ఉన్నాడు.

IV ఉదాహరణ చూడండి. కింది వాక్యాలను ఆ విధంగా కలపండి:

ఉదా: ఈ నాడు బాలల చిత్రాలు తక్కువగా వస్తున్నాయి. అరుదు కూడాను.

జవా: ఈ నాడు బాలల చిత్రాలు తక్కువగా రావడమే <u>కాదు</u> అరుదు కూడాను.

1. పిల్లలు మైదానంలో ఆడుతున్నారు. అల్లరి కూడా చేస్తున్నారు.

2. రాజు మైసూరికి వెళ్లాడు. అక్కడ ఉద్యోగంలో కూడా చేరాడు.

3. రాజారావు పిల్లలు మంచి వాళ్లు. వాళ్లు బాగా పాఠాలు చదువుతారు కూడా.

4. మనం కష్టపడి పని చేస్తే మనకు డబ్బు లభిస్తుంది. దేశం కూడా బాగు పడుతుంది.

V కింది పదాలను సొంత మాటల్లో ఉపయోగించండి:

కనీసధర్మం	మహదవకాశం
పునాది	పతనమవు
జీర్ణించిపోవు	రాణించు

VI కింది ప్రశ్నలకు జవాబులు రాయండి:

1. సినిమాకళలో వ్యాపారదృష్టిపై రామారావుగారి అభిప్రాయమేమి?

2. బాలలకోసం ప్రభుత్వం ఏమి చేయాలని రామారావుగారు చెప్పారు?

3. గతాన్ని గురించి రామారావుగారు ఏమి చెప్పారు?

4. విద్యార్థులకు రామారావుగారి సందేశ మేమి?

VII మాతృభాషలోనికి అనువాదం చెయ్యండి:

ఒరిస్సాలో బంగారు గనులు

భువనేశ్వర్, జూలై 16: కెయొంఝర్ జిల్లాకు చెందిన టెల్కోయ్ ప్రాంతంలో బంగారం లభించగల అవకాశాలు అత్యంత ఆశావహంగాపున్నాయని భారత బంగారం గనుల అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం తెలియ జేశారు.

ఒరిస్సా గనుల మంత్రి అహ్వానంపై శ్రీ సుబ్రహ్మణ్యం టెల్కోయ్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో సేకరించిన నమూనాలను పరిశీలించిన మీదట ఆ భూభాగంలో బంగారం పాలు కనీసం వుండవలసిన దాన్ని మించే వున్నట్లు వెల్లడయింది. ఇందుకు సంబంధించిన దర్యాప్తును కొనసాగించడానికి రాష్ట్ర భూగర్భ పరిశోధన బోర్డు కూడా అమోదించింది.

[ఆంధ్రప్రభ, దినపత్రిక, జూలై 17]

15. చరిత్ర పుటల్లో తెలుగు దేశం

క్రమంగా	మాగాణం	అధీనం
విభాగాలు	చీలిపోవు	నిరంతరం
కాణాచి	ఏలుబడి	సరిహద్దు
సూచితమగు	అంటు	వ్యాపించు
బ్రహ్మాండమైన	పాలన	నియమించు
విడివిడిగా	విస్తరింపజేయు	ప్రకటించు
ఛిన్నాభిన్నం	వికాసం	తెలుగుగడ్డ
మున్నగు	కొనివచ్చు	

శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం — అనేవి సుప్రసిద్ధ శైవ క్షేత్రాలు. ఈ త్రిలింగాలకు మధ్య ఉండే దేశానికి త్రిలింగ దేశమని పేరు వచ్చింది. త్రిలింగ దేశమే క్రమంగా తెలుగు దేశంగా మారింది.

పై మూడు శివ క్షేత్రాల్లో ఒకటైన శ్రీశైలం ప్రస్తుతం కర్నూలు జిల్లాలోనూ, ద్రాక్షారామం తూర్పు గోదావరి జిల్లాలోనూ, కాళేశ్వరం ఆదిలాబాదు జిల్లాలో గోదావరి ప్రాణహిత సంగమ స్థానంలోనూ ఉన్నాయి. ఈ విధంగా తెలుగు దేశంలోని ప్రసిద్ధ విభాగాలైన రాయలసీమ, సాగరసీమ, తెలంగాణాలు మూడున్నూ తెలుగువారి పవిత్రమైన కాణాచిగా సూచితమయ్యాయి.

తెలుగు దేశాన్ని పరిపాలించిన రాజవంశాలలో మొదట పేర్కొన దగిన వారు శాతవాహనులు. శ్రీముఖుడు, హాలుడు, గౌతమీపుత్రశాతకర్ణి, వాశిష్ఠీపుత్రపులుమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి మొదలైన శాతవాహన వంశానికి చెందిన రాజులు ముప్పైఇద్దరు క్రీ. పూ 225 నుండి క్రీ. పూ 250 వరకు అంటే షుమారు 450 సంవత్సరాలు దక్షిణా పథాన్ని పాలించారు. శాతవాహన సామ్రాజ్యం అత్యున్నత దశలో ఉన్నప్పుడు బ్రహ్మాండమయిన విస్తృతి కలిగి ఉండేది. దక్షిణాన మద్రాసు రాష్ట్రం తూర్పుకోస్తాలో ఉన్న కడలూరు మొదలు ఉత్తరాన కళింగ పట్నం వరకున్నూ, పడమటికోస్తాలోని కచ్ వరకూ వ్యాపించిన విస్తృత సామ్రాజ్యమది. అంటే నేటి ఆంధ్రదేశమేగాక మైసూరు, బొంబాయి, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు, మద్రాసురాష్ట్రంలో కొంత యీ సామ్రాజ్యంలో ఉన్న వన్న మాట. విశాలమయిన శాతవాహనుల సామ్రాజ్యంలో ఈ నాటి ఆంధ్ర ప్రదేశ్ అంతర్భాగంగా ఉండేది. తెలంగాణా, కోస్తాప్రాంతం, రాయలసీమ విడి విడిగా ఉండేవి కావు.

శాతవాహనుల తర్వాత — అంటే క్రీ శ. 3వ శతాబ్దం మొదలు రెండు మూడు వందల సంవత్సరాల కాలం తెలుగు దేశం ఛిన్నాభిన్నమై ఇక్ష్వాకులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, పల్లవులు, విష్ణుకుండినులు, గాంగులు, మొదలైన రాజవంశాలచే పాలించబడింది. తెలుగు మాగాణమంతా చిన్న చిన్న సంస్థానాలుగా చీలిపోయింది.

క్రీ. శ. ఆరవ శతాబ్దంలో రెండవ పులకేశి అనే చాళుక్యరాజు దిగ్విజయ యాత్రలు చేసి నర్మదా నదికి దక్షిణ భాగాన్నంతా తన ఏలుబడిలోకి తెచ్చాడు. ఇతని ప్రతినిధులే వేగి దేశాన్ని పరిపాలిస్తూ తూర్పు చాళుక్యులని పిలువ బడ్డారు. క్రీ. శ 625 మొదలు రమారమి 12వ శతాబ్దాంతం వరకు తూర్పు చాళుక్యులు తెలుగు దేశాన్ని శాసించారు. తూర్పు చాళుక్యుల రాజ్యం ఉత్తరాన విశాఖపట్నం జిల్లాలోని చీపురుపల్లి మొదలు కొని దక్షిణాన నెల్లూరు వరకునూ, పశ్చిమాన కర్నూలు మండలంలోని మార్కాపురం, తెలంగాణాలోని కుక్కనూరు వరకునూ, తూర్పుసముద్రాన్నంటి

వ్యాపించింది. తెలుగు దేశమంతా పూర్వచాళుక్యుల అధీనంలో ఉండేదికాదు. తెలంగాణాలోని విశేషభాగం, చిత్తూరు, కడపలు తప్ప తక్కిన రాయలసీమంతా పశ్చిమ చాళుక్యులకునూ, రాష్ట్రకూటులకునూ స్వాధీనమై ఉండేది. మధిర, మాను కోట తాలూకాలు వేంగీ చాళుక్యులకు సామంతులయిన ముదిగొండ చాళుక్యుల పాలనకు లోబడి ఉండేవి. రాష్ట్రకూటులకాశ్రితులయిన వేములవాడ చాళుక్యులచే కరీంనగరం జిల్లా పాలింపబడేది. ఆ కాలంలో అంటే క్రీ. శ. 9వ శతాబ్దం నాటికి మానుకోట, మధిర తాలూకాలు తప్ప మిగిలిన తెలంగాణమంతా రాష్ట్రకూటుల ఆధిపత్యంలో ఉండేది.

చాళుక్యుల సామంతులలో కాకతీయ వంశస్థులు అనుమకొండ రాజ్యాన్ని పాలిస్తూ ఉండేవారు. కొంత కాలానికి వారు వారి స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. కాక తీయులకు ఓరుగల్లు రాజధాని. దీన్ని ఏకశిలానగరం అనికూడా అంటారు. క్రీ. శ. 1050 మొదలు 1350 వరకు అంటే షుమారు 300 సంవత్సరాలు కాకతీయులు పరిపాలించారు. కాకతీయ రాజులలో గణపతి దేవుడు మహాపరాక్రమవంతుడై రాజ్యాన్ని ఉత్తరాన గంజాం వరకు దక్షిణాన కంచి వరకు విస్తరింప జేశాడు.

కాకతీయయుగంలో తెలుగుదేశంలో జాతీయభావవికాసం కలిగింది. కాకతి గణపతి దేవుడు తెలుగుదేశాన్నంతా జయించి ఏక ప్రభుత్వంలోకి కొని రావడంవల్ల తెలుగుభాష ప్రత్యేకతను వహించి అనేక మహా గ్రంథాలచే అలంకృత మగుటవల్ల యీ నూత్న చైతన్యం కల్గి ఉండవచ్చు. ఈ కాలంలోనే ప్రతాపరుద్ర యశోభూషణాన్ని రచించిన విద్యానాథ కవి త్రిలింగ దేశాన్ని ప్రత్యేకంగా పేర్కొని దాని ఎల్లలను వర్ణిం చాడు. ఈ విధంగా జాగృతమైన జాతీయ భావమే కాకతీయుల అనంతరం తెలుగుదేశం మహమ్మదీయుల ఆక్రమణం నుండి విడివడి పునః స్వతంత్రమయ్యేందుకు మూలమైంది. ఆ మహోద్యమానికి నాయకత్వం వహించిన వారు ముసునూరి ప్రోలయ నాయకుడు, కాపయనాయకుడు అనే వీరులు.

తరువాతి కాలంలో రెడ్డి రాజులు అద్దంకి, కొండవీడు, రాజమహేంద్రవరం, కందుకూరు మొదలైన ప్రాంతాల్లో క్రీ. శ. 1324 నుండి 1434 వరకు రాజ్యం చేశారు. వాటి రాజ్య విస్తీర్ణం కర్నూలు జిల్లా నుండి విశాఖపట్నం వరకు వ్యాపించింది. దక్షిణాన రెడ్డిరాజుల సరిహద్దు నెల్లూరు జిల్లాను ఆక్రమించుకొని ఉండేది. ఇదే కాలంలో తెలంగాణాలో పద్మనాయక వంశీయులైన వీరులు రాచకొండ, దేవరకొండ అనే పట్టణాలను కేంద్రాలుగా చేసుకొని రాజ్యం చేశారు. రెడ్డి, వెలమ, రాచవారు – అనే మూడు తెగల కున్నూ నిరంతరం వైరభావం ఉండేది. ఈ కాలంలో ఉత్తరాన ఓఢ్రరాజ్యం కర్ణాటకంలో హంపీరాజ్యం, గుల్బర్గాలో బహమనీ సుల్తానుల రాజ్యం ఏర్పడ్డాయి.

క్రీ. శ. 1417 లో తెలంగాణా బహమనీసుల్తానుల వశమైంది. ఈ కాలంలో కోస్తాప్రాంతం, రాయలసీమ విజయనగరాధీశుల అధీనంలో ఉండేది. బహమనీ రాజ్యంలోని గోలుకొండ సీమకు క్రీ. శ. 1512లో కులీ కుతుబ్ ముల్క్ అనే వ్యక్తి సుబేదారుగా నియమించ బడ్డాడు. తర్వాత ఇతడు స్వాతంత్ర్యం ప్రకటించి గోలుకొండ రాజధానిగా, తెలంగాణా అధిపతి అయ్యాడు. ఈతని వంశానికి చెందిన ఇబ్రహీం, అతని కొడుకు మహమ్మదుకులీ కుతుబ్ షా తెలుగు దేశాన్నంతా జయించాడు. అబ్దుల్లా కుతుబ్ షా కాలం నాటికి తెలుగు దేశం అంతా గోలుకొండ సుల్తానుల వశం అయింది. తర్వాత ఈ గోలుకొండ రాజ్యాన్ని ఔరంగజేబు జయించి అసఫ్‌జా నిజాముల్ ముల్కును క్రీ. శ. 1713 లో సుబేదారుగా నియమించాడు. నిజాములు కొంత కాలానికి ఇంగ్లీషు వారికి సామంతులయ్యారు. రెండవ నిజామయిన నిజామాలీఖాన్ 1766 లో సర్కారులను, 1800 లో రాయలసీమను ఇంగ్లీషు వారికి దత్తం చేశాడు. ఈ విధంగా తెలుగు గడ్డ రాజకీయంగా ముక్కలైంది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1956 నవంబరు 1 వ తారీకున భాషా ప్రయుక్తంగా విభజింప బడింది. తెలుగు భాష మాట్లాడే నాలుగు కోట్లమంది ఏకమయ్యారు.

అభ్యాసాలు

I మౌఖిక అభ్యాసం చేయండి:

1. క్రీ. శ. 1512లో కులీ కుతుబ్ ముల్క్ అనే వ్యక్తి గోల్కొండకు సుబేదారుగా నియమించబడ్డాడు.

2. నేను మా ఆఫీసు పనిమీద హైదరాబాదుకు పంపబడ్డాను.

3. మా ఇంట్లో కుర్చీలన్నీ కొయ్యతో తయారు చేయబడ్డాయి.

4. మా పాఠశాలలో వార్షికోత్సవానికి పురజనులందరూ ఆహ్వానించబడ్డారు.

II కింది వానిలో "అన్నమాట" ప్రయోగాన్ని, సందర్భాన్ని గమనించండి:

1. ఇవ్వాళ శుక్రవారం. రేపు శనివారం. అయితే ఎల్లుండే ఆదివారం అన్నమాట.

2. "ఇవ్వాళ రెండో తారీకు". "అయితే మొదటి తేదీ నిన్ననే నన్న మాట".

3. "మైసూరికి దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో బృందావన్ గార్డెన్సు ఉన్నాయి". "అయితే బృందావన్ గార్డెన్సు మైసూరికి దగ్గరే నన్న మాట".

4. రాము: ఇప్పుడు టైం ఎంత?

గోపీ: నా గడియారంలో తొమ్మిదిన్నర.

సోము: నా గడియారంలో తొమ్మిదీయాభై.

కృష్ణ: నా గడియారంలో తొమ్మిదీనలభై ఐదు.

రాము: ఏ గడియారంలో టైం కరెక్టు ?

గోపీ: ఏమో !

రాము: అయితే ఏ గడియారంలోనూ టైం కరెక్టు కాదన్నమాట.

5. "పది పుస్తకాల వెల ఐదు రూపాయలు". అయితే ఒక్కొక్క పుస్తకం వెల యాభై పైసలు మాత్రమే నన్నమాట"

III కింది వానిని సొంత వాక్యాలలో ఉపయోగించండి.

బ్రహ్మాండమైన	మూలమవు
పేరువచ్చు	ఏకమవు
అన్నమాట	దత్తంచేయు
లోబడిఉండు	

IV కింద తెలుగుదేశచరిత్ర యుగకాలాలు ఆ కాలంలో పాలించిన రాజవంశాలు ఇవ్వబడ్డాయి. వానిని జతపరచండి:

A	B
క్రీ. పూ. 225 నుండి క్రీ. శ. 250 వరకు	కాకతీయులు
క్రీ. శ. 250 నుండి క్రీ. శ. 600 వరకు	రెడ్డిరాజులు
క్రీ. శ. 625 నుండి క్రీ. శ. 1200 వరకు	శాతవాహనులు
క్రీ. శ. 1050 నుండి క్రీ. శ. 1350 వరకు	వివిధ రాజవంశాలు
క్రీ. శ. 1324 నుండి క్రీ. శ. 1434 వరకు	తూర్పుచాళుక్యులు

V కింద A గ్రూపులో స్థలాలు B గ్రూపులో అవి ఉన్న ప్రదేశాలు ఇవ్వబడ్డాయి. కాని వరుస క్రమంలో లేవు. వానిని కలపండి:

A	B
శ్రీశైలం	పడమటకోస్తా
కచ్	ఆదిలాబాద్ జిల్లా
కడలూరు	తూర్పుగోదావరి జిల్లా
ద్రాక్షారామం	కర్నూలు జిల్లా
కాళేశ్వరం	తూర్పు కోస్తా

VI కింది ప్రశ్నలకు జవాబులు రాయండి:

1. ఆంధ్రప్రదేశ్‌కు త్రిలింగదేశమని పేరు ఎట్లా వచ్చింది?
2. తెలుగుదేశంలోని ప్రసిద్ధ విభాగాలు ఏవి?
3. తెలుగు దేశాన్ని ఏ ఏ రాజ వంశాలు పాలించాయి?
4. నిజామాలీఖాన్ ఎవరు? తెలుగు దేశంలో ఏ ఏ ప్రాంతాలు ఎప్పుడు ఎవరికి దత్తం చేశాడు?

VII మాతృభాషలోకి అనువాదం చెయ్యండి:

మానవుడు సంఘజీవి. మానవుని జీవితం ఏ విధంగా పరిణామం పొందిందో తెలిపేదే చరిత్ర. క్రీస్తుకుపూర్వం నాల్గవ శతాబ్దంనాటి అరిస్టాటిల్ "మానవ సంఘ జీవి

తానికి సంబంధించిన అన్ని విషయాలను కలిపి కథగా కూర్చి సాగించిన రచనయే చరిత్ర" అని చెప్పాడు. చరిత్రలోని విషయాలన్నీ సత్యాలే. కల్పిత కథలకు చరిత్రలో స్థానం లేదు. చరిత్ర భావి తరాల వారికి మార్గం చూపుతుంది. ఏదైనా ఒక జాతిని గురించిగాని ప్రదేశాన్ని గురించిగాని బాగా తెలుసుకోవాలంటే ముందు చరిత్ర మనకు తెలియాలి.